VISALAANDHRA Phone No. 75301 **** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 267 | విజయవాడ 22—1—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రిందును

ఉచితంగా మీకో పుస్తకం!!!

ముచ్చటైన మూడు రంగులతో ఆకర్షణీయంగా ముద్రింపబడి భగవత్స్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర ఆయన బోధలు తెలిపే ఓ అందమైన పుస్తకం మీరు ఉచితంగా పొందదలచుకుంటే, మీ చిరునామా మాకు ఈరోజే తెలుపండి పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకా పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఎస్. జాన్‌జేవిడ్ (V A) పోస్టుబాక్స్ నెం 12.

చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

అత్యవసరపరిస్థితి నిబంధనల సడలింపు; సెన్సార్‌షిప్ అమలు నిలిపివేత

సమాచార శాఖమంత్రి శ్రీ శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20

మీసా కింద రాజకీయ ఖైదీలుగా ఉన్న వారిని సత్వరమే విడుదలచేసే, సాధారణ రాజకీయ కార్యకలాపాలు ఎన్నికల ప్రచారానికై స్వేచ్ఛగా బహిరంగ సభలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచిస్తున్నదని సమాచార శాఖ మంత్రి శ్రీ శుక్లా నేడు యిక్కడ చెప్పారు.

అత్యవసర పరిస్థితి నిబంధనల సడలింపును ప్రభుత్వం నేడు ప్రకటించింది. కేంద్ర హోం శాఖ ప్రకటన ఇలాతెలిపింది.

"ప్రజల ముందు తమ అభిప్రాయాలు ఉంచేందుకై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అవసరమయే వ్యాయామైన అన్ని కార్యకలాపాలను అనుమతించేందుకు అత్యవసర పరిస్థితి నిబంధనలు సడలించ బడుతున్నాయి" అని మార్చిలో ఎన్నికల నిర్వహణపై ప్రకటిస్తూ జనవరి 18 రేడియో ప్రసంగంలో శ్రీమతి గాంధీ చెప్పారు.

దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలకు యిలా సూచన చివ్వబడుతున్నాయి.

(ఎ) అంతరంగిక భద్రతా చట్టంకింద వున్న రాజకీయ ఖైదీల విడుదలను సత్వరమే చేయాలి

(బి) రక్షణ, అంతరంగిక భద్రతా నిబంధనల క్రింద విచారణ జరుగుతున్న కేసులను సమీక్షించాలి

(సి) సాధారణ రాజకీయకార్యకలాపాలు, ఎన్నికల ప్రచారానికి బహిరంగ సభలను స్వేచ్ఛగా అనుమతించాలి

(డి) మీసాలోని సెక్షన్ 16 (ఎ) నిషేధించబడిన సంస్థలపై తప్ప వినియోగించవలసినవసరం లేదు. ఏదయినా మినహాయింపు ఒక వేళ అవసరమయితే కేంద్ర ప్రభుత్వం అనుమతిని ముందుగాపొందాలి.

"వ్యక్తులు, వాహనాల ప్రయాణాలపై కంట్రోలు ఆంక్షలు, భంగకరమైన చర్యలకు శిక్షలు, సభలపై కంట్రోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాలను ఉపసంహరించాలని కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సెన్సార్‌షిప్ అమలు నిలిపివేత

దేశరక్షణ చట్టంలోని 48 వ నిబంధన క్రింద, 1971 సంవత్సరపు అంతరంగిక భద్రతా చట్టంక్రింద ఆమోదించిన సెన్సార్‌షిప్ ఉత్తర్వులను అమలు చేయరాదని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ శుక్లా తెలిపారు.

వార్తా పత్రికలు ప్రవర్తనా నియమావళిని మనిషితంగా పాటించాలని ఆయన కోరారు. పాత్రల "హక్కులు విధులు"లను తెలిపే చట్టాలలో పత్రికల హక్కులు విధులు భాగమని ఆయన అన్నారు.

సెన్సార్ షిప్ అంతమౌతున్నందు వలన ఏమైనా సమస్యలు ఉత్పన్నమైనచో పాత్రికేయుల వృత్తికి చెందిన నాయకులతో ప్రభుత్వం సంప్రతించ గలదని ఆయన అన్నారు.

పత్రికలపై వుంచిన విశ్వాసాన్ని అవి నిలుపుకొనగలవని సమాజ వ్యవస్థ పటిష్టతకు అవిరోహదం చేయగలవని ప్రభుత్వం ఆశిస్తున్నది. శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా నూతనంగా సాధించిన విజయాలను విఫల మొనర్చే లేదా, ప్రజా జీవన స్థాయిని కింద పరచే లేదా పత్రికలకు గల పేరుకు మచ్చ తెచ్చే వార్తలు, వ్యాఖ్యలు ప్రచురించరాదని ఆయనకోరారు.

ఈజిప్ట్ పట్టణాల్లో సాధారణ పరిస్థితి

కైరో జనవరి 21

అధిక ధరలకు వ్యతిరేకంగా రెండు రోజులపాటు జరిగిన ఆందోళన అనంతరం ఈజిప్టు రాజధాని కైరో, తదితర పట్టణాలలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని అధికారులు ప్రకటించారు.

అయితే రాజధానిలో సైనికదళాలు ఇంకా గస్తీ తిరుగుతూనే వున్నాయి ఇక్కడకు 201కిలోమీటర్లదూరంలోగల అలెగ్జాండ్రియా పట్టణంలోను యితర పట్టణాలలో పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

ఆందోళన ఫలితంగా పోలీసులకు ప్రదర్శన కారులకు మధ్య జరిగిన ఘర్షణలలో అనేకమంది చనిపోయారు. వందలాదిమంది గాయపడ్డారు.

బేకరీలవద్ద రొట్టె కొనగోలు చేసేందుకు ప్రజలు చేరడంతో అక్కడ వాతావరణం కొంత ఉద్రిక్తంగా వున్నది. అయితే ఎటువంటి ఘటనలు జరగలేదు.

ఈ రెండు రోజుల ఘటనలను పురస్కరించుకుని 439 మందిని అరెస్టు చేసినట్లు కైరో పత్రికలు తెలిపాయి. వారిలో అతివాదమేధావులున్నారు. "కైరోను భస్మీపటలం" చేయాలనే పథకానికి వీరు బాధ్యులని అంతరంగిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

సంక్షోభం పలితం అశ్వాన్‌లోని కీలక కాల విడిదినుండి నిన్ననే కైరో చేరుకున్న అధ్యక్షులు అన్వర్ సాదత్, ప్రధానమంత్రి మహ్మద్ సలీం తదితరులతో చర్చలుజరిపారు.

సైకిల్ త్రొక్కిన హరిజనులకు 'శిక్ష'

మద్రాసు, జనవరి 21

సైకిల్ త్రొక్కుతున్న నేరానికి ఉత్తర ఆర్కాట్‌జిల్లా ముత్తానాయగ్రామ "పెద్ద" ముగ్గురు హరిజనులకు రు 100 అపరాధం జరిమానా విధించారు.

ఈ జరిమానాకు గురైన ముగ్గురూ నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌లో పని చేస్తున్నారు

ఈ విషయాన్ని తమిళనాడుకాంగ్రెస్ కమిటీ హరిజన విభాగం బహిర్గత అధ్యక్షులతో వెల్లడయింది.

విభాగం అధ్యక్షులు శ్రీ ఎల్లయ్య పెరుమాళ్ విలేకరులతో మాట్లాడుతూ యీ విషయాన్ని తెలిపారు.

రోడ్డు ప్రక్కన హోటల్‌లో ఒక అగ్రకులానికి చెందిన విద్యార్థి ప్రక్కనే కూర్చుని తింటున్న పోస్టుగ్రాడ్యుయేట్ హరిజన విద్యార్థిని కొట్టటమేగాక అవమానంచేసి పంపించారు ఈ ఘటన తంజావూరుజిల్లాలో జరిగింది ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయని, వీటిపై తాను స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేశానని ఆయనన్నారు.

పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల సర్దుబాట్లపై కమ్యూనిస్టుపార్టీతో త్వరలో చర్చలు

ముఖ్యమంత్రి, పి. సి. సి అధ్యక్షుల నిర్ణయం

కలకత్తా జనవరి 21

లోక్‌సభ ఎన్నికలలో సీట్ల సర్దుబాటుపై కమ్యూనిస్టు పార్టీతో సాధ్యమైనంత త్వరలో సంప్రదింపులు ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీసిద్ధార్థ శంకర్ రే, పి. సి. సి అధ్యక్షులు శ్రీఅరుణ్ మొయిత్రాలు నిర్ణయించారు.

లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థులను ఎంపిక చేయటంలో అనుసరించ వలసిన నియమనిబంధనలపై వీరిద్దరు నిన్న ఇక్కడ చర్చలు జరిపారు లోక్‌సభకు అభ్యర్థిని నిర్ణయించటంలో రాజకీయ పూర్వరంగాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని వారు నిర్ణయించారు. రాజకీయ పూర్వరంగంలో అనుభవం, యువ తరాన్ని తోడింపచూడాలని వారు భావించారు.

చర్చల అనంతరం శ్రీఅరుణ్ మొయిత్రా విలేకరులతో మాట్లాడారు కమ్యూనిస్టుపార్టీతో సీట్ల సర్దుబాటు అవకాశాన్ని పూర్తిగా తోసిపుచ్చలేనన్నారు. ఇదిఇలా వుండగా సమాచార శాఖ మంత్రి శ్రీ సుబ్రతా ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక కాలాంతర్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ముందుచూపుగల కాంగ్రెసు వాదులందరు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ సర్దుబాటుకై కృషి చేయాలని చెప్పారు పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టు వ్యతిరేకతకు లేక కాంగ్రెసు వ్యతిరేకతకు స్థానం లేదని ఆయన చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలు వాయిదా : ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జనవరి 21

మార్చిలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 2 వ తేదీ నుండి ప్రారంభంకావాల్సిన రాష్ట్ర శాసనసభలను ఎన్నికల తరువాత సమావేశపరచడానికి రాష్ట్రప్రభుత్వం నేడునిర్ణయించింది.

బహుశా తిరిగి మార్చి మూడవ వారంలో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడానికి సమావేశం కావచ్చునని ముఖ్యమంత్రి మాధవ్‌సింగ్ సోలంకి తెలియజేశారు.

రాష్ట్రంలోని పార్టీలు యిప్పటికిప్పుడే రాబోవు ఎన్నికలపై సమాలోచనలను ప్రారంభించాయి. ఫిబ్రవరి 25 వ తేదీ ప్రారంభం కావాల్సిన రాష్ట్ర కాంగ్రెసు అడహాక్ కమిటీ సమావేశం 24 వ తేదీకి మార్చుకున్నారు.

సమావేశంలో ప్రధానంగా అభ్యర్థుల ఎంపిక విషయం కాకుండా చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలను చర్చిస్తారని తెలుస్తున్నది.

కుంభమేలా ప్రత్యేక రైలుకు ప్రమాదం

కుంభనగర్, జనవరి 21

కుంభమేలా యాత్రికులు ఇళ్ళకు తిరిగి వెళ్ళటానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు అయోధ్య పెష్టుండగా నేటి ఉదయం 5 గంటలకు యిక్కడకు 40కి మీ దూరంలో ప్రతాప్‌ఘర్ ప్రాంతి లైనుపై ప్రమాదానికి గురైంది.

ఒక బోగీ పట్టాలు తప్పిందని, యాత్రికులెవరికీ గాయాలు తగలలేదని రైల్వే అధికారులు చెప్పారు.

జకార్తాలో వరదలు

జకార్తా, జనవరి 21

గత 80 సంవత్సరాలలో ఎప్పుడూ సంభవించని తీవ్ర వరదలకు ఇండోనేషియా రాజధాని గురయింది.

ఈ వరదలలో ఏడుగురు చనిపోయారు. అపార ఆస్తినష్టం సంభవించింది. రెండు రోజుల భారీ వర్షాల అనంతరం నిన్నటి నుండి కొంత తెరపి ఏర్పడింది.

అయితే యీ రోజు మధ్యాహ్నం తిరిగి భారీ వర్షాలు వచ్చే అవకాశం వున్నదని వాతావరణ పరిశోధన కార్యాలయం ప్రకటించింది

జకార్తా శివారు నీధులు, ఇండ్లు 50 నుండి 100 సెంటీమీటర్లకు నీటిలో మునిగాయి అనేకచోట్ల ఇండ్లకప్పులపైనే ప్రజలు నివసిస్తున్నారు.

కార్టర్‌కు పొద్గోర్నీ సందేశం

మాస్కో, జనవరి 21

రానున్న సంవత్సరాలలో సోవియట్, అమెరికా సంబంధాలలో మరింత పురోగతి వ్యక్తం కావాలని సోవియట్ అధ్యక్షులు నికోలయ్ పొద్గోర్నీ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ నెల 20న జిమ్మీ కార్టర్ అమెరికా అధ్యక్ష పదవీ ప్రమాణ స్వీకారంచేస్తున్న సందర్భంగా పంపిన టెలిగ్రాంలో పొద్గోర్నీ పై విధంగా ఆశాభావం వ్యక్తం చేశారు

ఉభయ దేశ ప్రజల ప్రయోజనాలకు, ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా సోవియట్ అమెరికా సంబంధాలు వృద్ధిచెందాలని పొద్గోర్నీ అన్నారని టాస్ తెలిపింది

ఫోర్డు వీడ్కోలు సభ

వాషింగ్టన్, జనవరి 20

తన పాలన ఉత్తమ మైందని దానిని చరిత్ర దయతో పరిశీలిస్తుందని అమెరికా అధ్యక్షులు గెరాల్డు ఫోర్డ్ అన్నారు.

పదవీ విరమణ సందర్భంగా వైట్ హౌస్‌లో జరిగిన వీడ్కోలు సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు ప్రసంగిస్తుండగా ఆయన కళ్ళల్లో నీళ్ళు పారాయి. అనంతరం ఆయన తన ఆఫీసులో కడపారిగా కూచుని కాసేపు పైళ్లు తిరగేశారు.

కార్టర్ ప్రభుత్వంలో మంత్రుల నియామకం ధృవీకరణ

వాషింగ్టన్, జనవరి 21

అధ్యక్షులు జిమ్మీ కార్టర్ మంత్రివర్గంలో పదవి పొందిన మంత్రుల నియామకాన్ని సెనేట్ నిన్న ధృవీకరించింది.

మంత్రివర్గ సభ్యులుగా ప్రకటించిన మరో ముగ్గురి నియామకాన్ని సెనేట్ ధృవీకరించాల్సివుంది. వీరినియామకం ధృవీకరణకు ఎటువంటి ఆటంకం వుండదని భావిస్తున్నారు.

సెనేట్ ధృవీకరించిన మంత్రులలో విదేశాంగ మంత్రి సైరస్‌వాన్స్ రక్షణ మంత్రి హెరాల్డ్ బ్రౌన్, ఆర్థిక మంత్రి మైఖేల్ బ్లూమెంథాల్ తదితరులు వున్నారు.

సంక్షిప్తవార్తలు

యుగోస్లావియాలో చైనా మంత్రిపర్యటన

బెల్‌గ్రేడ్, జనవరి 21

ప్రస్తుతం యుగోస్లావియాలో పర్యటిస్తున్న చైనా విదేశీ వాణిజ్య మంత్రి లిచీయాంగ్ లీ మొన్న యిక్కడ యుగోస్లావియా ఉపాధ్యక్షులు విదోజెలోర్కోవిచ్‌తో చర్చలు జరిపారు.

స్నేహ వాతావరణంలో జరిగిన చర్చలు పరస్పర ఆసక్తిగల అంశాలపై జరిగాయని అధికార ప్రకటనలో తెలిపారు.

యూనివర్శిటీ ప్రేలుడులో నలుగురి మృతి

పిట్స్‌బర్గ్, అమెరికా పెన్సిల్వేనియా రాష్ట్రంలోని పిట్స్‌బర్గ్ యూనివర్శిటీ ఆవరణలో ప్రేలుడు సంభవించి నలుగురు చనిపోయారు మరో 27 మంది గాయపడ్డారు.

ప్రేలుడు కారణాలు వెంటనే తెలియరాలేదు.

ఇరాన్‌కు రుణాలు

లండన్ : అంతర్జాతీయ పెట్టుబడి మార్కెట్‌లో 50 కోట్ల డాలర్ రుణాలను సేకరించేందుకు అవసరమైన పత్రకాలకు ఇరాన్ తుదిరూప మిచ్చింది,

ఇరాన్ తరపున పెట్టుబడులు సేకరించే అమెరికా మన్‌హట్టన్ బ్యాంక్ ఒక ప్రకటన చేస్తూ ఇరాన్‌లో బదవ ప్రణాళిక క్రింద చేపట్టే ప్రాజెక్టులకు ఈ డబ్బు ఉపయోగించటం జరుగుతుందని తెలిపారు.

సుస్థిర శాంతి స్థాపనలో భారత్ కీలకపాత్ర

పోలెండ్ యునైటెడ్ వర్కర్స్‌పార్టీ ప్రథమ కార్యదర్శి గీరిక్ ప్రశంస

వార్సా, జనవరి 21

సుస్థిరమయిన ప్రపంచ శాంతిని స్థాపించడంలో దినదినాభివృద్ధి చెందుతున్న భారత పాత్రపట్ల, కార్యక్రమాల పట్ల, ఆ లక్ష్య సాధనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేస్తున్న కృషిపట్ల పోలెండ్ యునైటెడ్ వర్కర్స్ పార్టీ ప్రథమ కార్యదర్శి ఎడ్వర్డ్ గీరిక్ ప్రగాఢ హర్షం ప్రకటించారు

పై కార్యక్రమాలలో భారతదేశం యొక్క శాంతి సాంప్రదాయం, మహాత్మా గాంధీ శాంతివాదత, జవహర్‌లాల్ నెహ్రూ రాజకీయ సంకల్పం తమకు వ్యక్తమవుతున్నాయన్నారు

వచ్చే సోమవారం నుంచి భారత్‌లో అయిదు రోజుల పాటు పర్యటించనున్న సందర్భంగా ఇక్కడి ఇరుపక్షాల భారత విలేకరులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా ఉద్ఘాటించారు.

వార్సాలోనిపార్టీ హెడ్ క్వార్టర్స్ భవనంలో ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు

యునైటెడ్ వర్కర్సుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి, అంతర్జాతీయ వ్యవహారాల విభాగాధిపతి అయిన రిస్జార్డ్ ఫ్రెలెక్ కూడా ఇంటర్వ్యూకు హాజరయ్యారు

ఎడ్వర్డ్ గీరిక్ ఈనెల 23 న వార్సా నుంచి న్యూఢిల్లీ బయలుదేరుతారు

అలీన ఉద్యమంలో భారతదేశ పాత్రను తన తండ్రి నెహ్రూ ప్రారంభించిన కృషిని కొనసాగిస్తున్న శ్రీమతి గాంధీ ప్రముఖ పాత్రను కూడా ఆయన ప్రశంసించారు.

విస్తరిస్తున్న ఉభయదేశాల సంబంధాల వల్ల హర్షం ప్రకటించారు.

సమానత, పరస్పర గౌరవం, సత్వరాభివృద్ధి చెందాలన్న దేశాల ఆకాంక్షలను గౌరవించటం ప్రాతిపదికపై ఇతరదేశాలతో సంబంధాలు వ్యవస్థాపితం చేసుకోవడం మన ఉద్దేశమని ఆయన వివరించారు భారత-పోలెండ్ మధ్య ఉన్న ఫలప్రదమైన రాజకీయ సంబంధాలపట్ల సంతృప్తి ప్రకటించారు. ఉభయదేశాలమధ్య వివిధ స్థాయిలలో నిరంతరం పర్యటనల మార్పిడి, సంప్రదింపులు కొనసాగుతున్నాయి. మనం అంతర్జాతీయ సంస్థలలో విస్తృతంగా సహకరించుకుంటున్నాం

అంతర్జాతీయ కార్యక్రమాలకు సంబంధించి మన ఉమ్మడి లక్ష్యాలు ఒకటే అ లక్ష్యం శాంతిని పటిష్టం చేయడం,

[మిగతా 3 వ పేజీలో]

'శిక్ష' పై పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 21

పార్లమెంటు సమావేశం ఫిబ్రవరి 7 వ తేదీ నుండి ప్రారంభంకావాల్సిన రాష్ట్ర శాసనసభలకు ఎన్నికల తరువాత సమావేశపరచడానికి రాష్ట్రప్రభుత్వం నేడునిర్ణయించింది.

బహుశా తిరిగి మార్చి మూడవ వారంలో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడానికి సమావేశం కావచ్చునని ముఖ్యమంత్రి మాధవ్‌సింగ్ సోలంకి తెలియజేశారు.

రాష్ట్రంలోని పార్టీలు యిప్పటికిప్పుడే రాబోవు ఎన్నికలపై సమాలోచనలను ప్రారంభించాయి. ఫిబ్రవరి 25 వ తేదీ ప్రారంభం కావాల్సిన రాష్ట్ర కాంగ్రెసు అడహాక్ కమిటీ సమావేశం 24 వ తేదీకి మార్చుకున్నారు.

సమావేశంలో ప్రధానంగా అభ్యర్థుల ఎంపిక విషయం కాకుండా చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలను చర్చిస్తారని తెలుస్తున్నది.

రొడీషియాపై రాజీకి బ్రిటన్ ప్రతిపాదనలు

సాలిస్‌బరీ, జనవరి 21

రొడీషియాపై చర్చలకు ప్రాతిపదికగా బ్రిటన్ ప్రతిపాదనలను స్మిత్ ప్రభుత్వం అంగీకరించినటయితే జాత్యాంతర ప్రభుత్వ ఏర్పాటుపై సంప్రదింపులు సాధ్యమవుతాయని బ్రిటన్ రాయబారి ఐవర్ రిచర్డ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి వోర్స్టర్‌తో చర్చలు జరిపి నిన్న ఇక్కడకు వచ్చిన రిచర్డ్ విలేకరులతో మాట్లాడుతూ బ్రిటన్ ప్రతిపాదనలను స్మిత్ తిరస్కరిస్తే పరిస్థితి యింకా తీవ్రమవుతుందని అన్నాడు.

రొడీషియాలో మెజారిటీపాలన ఏర్పడే ముందు ఏర్పడే తొమ్మిది మంది శ్వేతజాతి భద్రత మండలికి బ్రిటన్ హైకమిషనర్ నాయకత్వం వహించాలనేదే బ్రిటన్ తాజా ప్రతిపాదన. అయితే జాత్యాంతర ప్రభుత్వంలో బ్రిటన్ పాల్గొనటాన్ని యింతకుముందే స్మిత్ వ్యతిరేకించిన విషయం పాఠకులకు విదితమే.

172 మంది స్మిత్ ప్రభుత్వ సైనికుల ధృతి

గత సంవత్సరం 172 మంది స్మిత్ ప్రభుత్వ సైనికులు చనిపోగా మరో 300 మంది గాయపడ్డారని జింబాబ్వేప్రజాముక్తి సైన్యం ప్రకటించింది.

గత సంవత్సరం మే - డిసెంబరు మధ్య కాలంలో విముక్తి సైన్యాలు 106 దాడులు నిర్వహించాయి.

ఉత్తరప్రదేశ్‌లో 36 మంది విడుదల

లక్నో, జనవరి 21

ఉత్తరప్రదేశ్‌లో మీసాక్రింద నిర్బంధించిన 36 మందిని విడుదల చేసినట్లు ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

వీరిలో యు పి సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఉగ్రసేన్, సిండికేట్ నాయకుడు మాజీ మంత్రి శ్రీ కైలాస్‌ప్రకాష్ ఒకప్రాక్టిషనర్, 11 మంది శాసనసభ సభ్యులు, ఒక శాసనమండలి సభ్యుడు వున్నారు.

జయప్రకాశ్‌తో అబ్దుల్లా భేటీ

పాట్నా, జనవరి 21

జమ్ము - కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకుని చర్చించారు.

జె. పి. నివాస గృహంలో వారిరువురు 40 నిముషాలపాటు ప్రసంగించారు. షేక్ వెంట ఆయన పత్నీమణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అనంతరం ఆయన ఇక్కడి నుంచి జంషెడ్‌పూర్ వెళ్ళారు.

ఉత్తమ దర్శకునిగా సత్యజిత్ రే

కలకత్తా జనవరి 21

"జన అరణ్య" చిత్ర దర్శకుడు సత్యజిత్ తను ఉత్తమ దర్శకునిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది.

జన అరణ్యను ఈ సంవత్సరం ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నిర్ణయించినట్లు రాష్ట్రసమాచార్ శాఖమంత్రి శ్రీ సుబ్రతా ముఖర్జీ చెప్పారు.

చలన చిత్ర పరిశ్రమకు చేసిన సేవలకు శ్రీ బి ఎన్. సర్కార్‌కు క్రీమలేష్ బారువా అవార్డు యిచ్చినట్లు ఆయన చెప్పారు.

మ్యూజియచిత్రంహీరో మిథున్ చక్రవర్తి క్వాసోమెయ్ చిత్రంలో హీరోయిన్ అవార్డులను ఉత్తమ నటుడు ఉత్తమనటి అవార్డులను యిచ్చినట్లు ఆయన చెప్పారు.

జనతాపార్టీ పేరుతోపోటీ: మురార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20

సిండికేట్, వి. యార్, డి, జనసంఘ్, సోషలిస్టుపార్టీలతో ఒక ఐక్యపార్టీని ఏర్పాటు చేసినట్లు నేడు సిండికేట్ నాయకులు శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటించారు

అయితే ఈ పార్టీల నిజమైన ఏకీకరణ ఎన్నికల తరువాత జరుగుతుందని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఆయన నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, కొన్ని సాంకేతిక కారణాల న్యాయసంబంధమైన చిక్కుల వల్ల యింత స్వల్పకాలంలో ఒకే ఐక్యపార్టీగా ఏర్పడటం సాధ్యం కాదన్నారు.

ఎన్నికలు ముగిసిన అనంతరం మేము ఒకే పార్టీగా ఏర్పడతాము. అయితే ఎన్నికల్లో ఒకే పార్టీగా వ్యవహరిస్తామని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

ఎన్నికల వ్యవహారాల్లో సూదనలు చేసేందుకు 9 మందితో కూడిన కమిటీ ఏర్పడినట్లు పేర్కొన్నారు.

జనతా పార్టీ అభ్యర్థుల ఎంపికతో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఈ కమిటీ నిర్వహిస్తుందన్నారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఈ శనివారం ఢిల్లీ చేరుకుంటారని తెలిపారు.

ఎన్నికల కమిషన్ జనతా పార్టీలో సహకరించి ఒకే గుర్తును అంగీకరించడ గలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

జనతా పార్టీ ఎన్ని సీట్లకు పోటీ చేస్తుందని ప్రశ్నించగా "అన్ని సీట్లకు పోటీ చెయ్యాలనే మా ప్రయత్నం" అన్నారు.

ప్రాంతీయ పార్టీలతో ఎన్నికలో సర్దుబాట్లు తదుర్పుపనే విషయంపై అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా సర్దుబాట్లు చేసుకునే విషయాన్ని అయన తిరస్కరించ లేదు అయితే అది మా విధానాలు ప్రజాస్వామ్య ప్రయోజనాలను బట్టి వుంటుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకే మేము ఎన్నికల్లో పోరాడుతున్నామన్నారు.

పోటీచేసే వారందరి యెడల ప్రభుత్వ ఏజెన్సీలు న్యాయంగా వ్యవహరించాలని, ఎన్నికల పోటీలో ఎటువంటి అడ్డంకులు కల్పించరాదని కోరారు

ఆర్థిక పరిస్థితిపై ప్రశ్నించగా ద్రవ్యోల్బణం తిరిగి తలెత్తింది అన్నారు. ద్రవ్యోల్బణానికి కారణం విపరీతంగా ఆర్థిక రంగంలో ద్రవ్యసరఫరా జరపడమే ప్రధాన కారణమని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో మీరు పోటీ చేస్తున్నారా అని ప్రశ్నించగా "నేను నిర్ణయించుకోలేదు" అని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఫరక్కా సమస్యపై చర్చలకు బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ జనవరి 21

గంగానదీ జలాల పంపిణీ వివాదంపై భారత-బంగ్లా దేశాలమధ్య మూడవ దఫా మంత్రిత్వస్థాయిలచర్చలలో పాల్గొనేందుకుబంగ్లా డిప్యూటీ మార్షల్‌లాఅధికారి కర్నల్ అడ్మిరల్ ఖాన్. హెచ్. ఖాన్ నాయకత్వాన 14మంది సభ్యులుగల బంగ్లా ప్రతినిధి వర్గం నేడిక్కడకు వచ్చింది.

ఫరక్కా సమస్యపై అంగీకృత పరిష్కారానికి ప్రయత్నిస్తామని విమానాశ్రయంలో రియర్ అడ్మిరల్ ఖాన్ చెప్పారు.

ఇది తక్షణ సమస్య, దీనికి తక్షణం పరిష్కారం కావాలని మేం కోరుకుంటున్నాము. అని ఆయన అన్నారు

యింతకుముందు ఢాకాలో రెండుదఫాలు చర్చలు జరిగాయి.

రెండు ప్రతినిధివర్గాలు నేటి సాయంత్రం చర్చలు ప్రారంభిస్తాయి ఈ చర్చలు మూడు నాలుగు రోజులు జరగవచ్చు.

బంగ్లా ప్రతినిధివర్గంలో విదేశాంగశాఖ కార్యదర్శి లూబరన్ హుస్సేన్, ఆహార వ్యవహారాలపై బంగ్లా అధ్యక్షుని సలహాదారు బి ఎం అబ్బాస్, బంగ్లా నీటి అభివృద్ధి బోర్డు చైర్మన్ అసవుదౌలా వున్నారు.

విమానాశ్రయంలో బంగ్లా ప్రతినిధి వర్గానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, విదేశాంగ మంత్రిత్వ శాఖలో విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ జి. పార్థసారథి విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా, నీటి పారుదల శాఖకార్యదర్శి శ్రీ సి. సి. పటేల్, బంగ్లాలో భారత హైకమిషనర్ శ్రీ కె. పి. యస్. మీనన్‌లు స్వాగతం చెప్పారు.

తుపానుకు గురైన ప్రాంతాల్లో చేనేత, మత్స్య కార్మికులకు సహాయక చర్యలకై రు. 75 లక్షలు

హైదరాబాద్, జనవరి 21

తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలోని చేనేత కార్మికులు మత్స్య పారిశ్రామికులకు సహాయక చర్యలకై రాష్ట్ర ప్రభుత్వం రు. 75 లక్షలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ తెలియజేశారు.

ముఖ్యమంత్రి సచివాలయంలో పత్రికా విలేకరులతోమాట్లాడుతూ యిందులో రు 50 లక్షలు చేనేత కార్మికులకు రు 25 లక్షలు మత్స్య కార్మికులకు కేటాయించినట్లు చెప్పారు.

చేనేత కార్మికులకు, మత్స్య కార్మికులకు కేటాయించిన జిల్లాల వారీగా ఈ క్రింది విధంగా వున్నాయి.

చిత్తూరుజిల్లాలో రు. 2 లక్షలు, రు. 80 వేలు, నెల్లూరు జిల్లాలో రు, 16 లక్షలు రు 6.5 లక్షలు, ప్రకాశంజిల్లాలో రు 12 లక్షలు, రు 1 25 లక్షలు, గుంటూరు రు 8 లక్షలు, రు 2 5 లక్షలు, కృష్ణా జిల్లాలో రు 4 లక్షలు రు. 5.25 లక్షలు, తూర్పుగోదావరిలో రు. 4 లక్షలు, రు 4.5 లక్షలు, పశ్చిమగోదావరిలో రు. 4 లక్షలు రు. 4 15 లక్షలు. (వి.వి.)

పబ్లిక్ నోటీసు

ఇందుకు సంబంధించిన వారెల్లరకు

1 చెంచులక్ష్మి (తెలుగు, తమిళం), 2. పెద్దరికాలు (తెలుగు), 3 ఆడపెత్తనం (తెలుగు) చిత్రములకు నెగిటివ్ రైట్స్ కలిగిన మేము, సదరు 3 చిత్రములను వరుసగా 1. మెసర్సు విజయనిర్మల పిక్చర్స్ మద్రాసు-17 2 మెసర్సు చిత్రాలయ పిలిం డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-3, 3 మెసర్సు విజయనిర్మల పిక్చర్స్, మద్రాసు-17 వారలకు, మరియు ఒకవేళ వారినుండి సబ్‌లీజ్ పొందియున్న వారికికూడా

విశాలాంధ్ర

1977 జనవరి 22 శనివారం

భారత్-లావోస్ సంబంధాలు

లావోస్ ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షుడు సౌఫానోవాంగ్, ఉప ప్రధాని విదేశాంగమంత్రి ఫౌనెప్రసేత్ ల నాయకత్వాన 24 మంది సభ్యులుగల ఉన్నతస్థాయి ప్రతినిధివర్గం భారతదేశంలో 8 రోజులపాటు జరిపిన సుహృద్భావ పర్యటన జయప్రదం అయింది రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహమ్మద్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభృతులతో జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయి.

సౌఫానోవాంగ్ ప్రభృతులుజరిపిన పర్యటన చర్చలవల్ల భారతదేశం-లావోస్‌ల మధ్య దినదినాభివృద్ధి చెందుతున్న స్నేహ సహకార సంబంధాలు యింకా సుస్థిరమై పటుతరం కాగలవు. ఈ రెండు దేశాల మధ్య శతాబ్దాలుగా సత్సంబంధాలు నెలకొని వున్నాయి. ఆగ్నేయాసియాలో ఫ్రెంచి, జపాన్, అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణలకు వ్యతిరేకంగా లావోస్ ప్రజలు సాహసోపేతమైన పోరాటం నిర్వహించినప్పుడు భారతదేశం ఎల్లవేళలా వారి పోరాటానికి సహాయ, సంఘీభావాలు ప్రకటించింది. 1954 లో జెనీవా ఒప్పందం తర్వాత యుద్ధ విరమణ పరిశీలక కమిషన్ అధ్యక్షురాలుగా భారతదేశం ప్రముఖమైన పాత్ర వహించింది. అలాగే తర్వాత అమెరికా సామ్రాజ్యవాదులు లావోస్‌లో అంతర్యుద్ధం ప్రారంభించినప్పుడు, కిరాయి మూకలను ఉసికొల్పినప్పుడు భారతదేశం లావోస్ ప్రజల పక్షాన నిలబడి వారికి అండదండలు ప్రకటించింది. చివరకు 1975 లో ఇండో చైనాలో వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రజలు సామ్రాజ్యవాదులను చిత్తుచేసి సాధించినమహత్తర విజయాలకు,సంపూర్ణ విముక్తిపోరాటాలకు భారతదేశం జేజే లర్పించింది.

అలాగే 1975 డిసెంబరులో లావోస్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌గా ఏర్పడి, జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తిచేసి సోషలిస్టు నిర్మాణ దశకు చేరుకొన్న నాటినుండీ, లావోస్ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహ సహకార సంబంధాలు యింకా అభివృద్ధి చేసుకొంటున్నట్లే భారతదేశంతో కూడా రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికరంగాలలో, శాస్త్రీయ రంగాలలో మైత్రీ సంబంధాలు పెంపు చేసుకోవడానికి కృషి చేస్తున్నది. ఇరుగు పొరుగునవున్న థాయ్‌లాండ్‌ను అడ్డంపెట్టుకొని అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో కొంతమంది దేశద్రోహులు యీ నాటికీ దాడులు, విద్రోహకర చర్యలు సాగిస్తున్నా వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాలలో మహత్తరమైన విజయాలు సాధిస్తూ, వలసవాదులు, సామ్రాజ్యవాదులు, నయావలసవాదులు తెచ్చిపెట్టిన యుద్ధగాయాలను యిప్పుడిప్పుడే మాన్పుకొంటున్న లావోస్ ప్రజలకు అన్ని ప్రపంచ దేశాలతోపాటు భారతదేశం యితోధిక సాయం చేయాల్సిన అవసరం వున్నది.

నామ్‌వాగమ్ హైడ్రో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణ రెండవదశకు దాదాపు 15 లక్షల రూపాయలు తిరిగి చెల్లించకుండావుండే గ్రాంటును యివ్వడంతోసహా ఇరిగేషన్ పంపులు, మందులు, కుట్టుమిషన్‌లు, సైకిళ్ళను భారతదేశం సరఫరా చేసింది. రైల్వేలైన్ల నిర్మాణం, ఇనుము బొగ్గుగనుల అభివృద్ధి, కాయితం కాయితం గుజ్జు పరిశ్రమల అభివృద్ధికీ అలాగే ఉన్నత శాస్త్రీయ, వైజ్ఞానిక శిక్షణా రంగాలలో భారతదేశం లావోస్‌కు సహాయం చేయగల అవకాశం వున్నది. ఇంతవరకు అధికార వాణిజ్యఒప్పందాలు లేకపోయినా ఇకముందు అలాంటి వాణిజ్య సంబంధాలు ఏర్పడి రెండు దేశాల మధ్య ఇతోధిక వ్యాపారం జరగడానికి అవకాశం వున్నది అలాగే అలీన విధానం, సుస్థిర శాంతి, నిరాయుధీకరణ తదితర అనేక ప్రపంచ సమస్యలపై రెండు దేశాలకు సారూప్యతా భావాలున్నాయి అందువల్ల సౌఫనోవాంగ్ పర్యటన ఉభయ దేశాల మైత్రీ పథంలో మరొక ముఖ్యమైన ఘట్టమై ఉభయ దేశాల ప్రజల స్నేహ సంబంధాలు దినదినాభివృద్ధి చెందగలవనడంలో సందేహంలేదు

ప్రపంచ వ్యాపితంగా ఉద్రిక్తోపశమన విస్తరణ

— శ్రీ సాథే వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 20

ఉద్రిక్తోపశమనం తిరుగు లేనిదిగా, ప్రపంచ వ్యాపితంగా విస్తరించవలసిన ఆవసరాన్ని ఇటీవల మాస్కోలో జరిగిన ప్రపంచ శాంతియుత శిక్షణల హోమో నొక్కి చెప్పినట్లు శ్రీ ఎస్ సాథే నెదిక్కత ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు

సమావేశాలకు హాజరైన భారత ప్రతినిధి వర్గానికి శ్రీ సాథే నాయకత్వం వహించారు ఎస్తోనియా బహిష్కారం మాత్రమే పరిమితమై వున్న ఉద్రిక్తోపశమనం ప్రపంచమంతటికీ విస్తరింపజేయ్య వలసిన తీవ్ర ఆవశ్యకతను భారతదేశం తెలిపిందన్నారు భారతదేశం చేసిన కర్తవ్యానికి సమావేశం మద్దతు యిచ్చినందుకు హర్షం ప్రకటించారు

ప్రపంచ శాంతియుత శిక్షణల హోమ సమావేశం అద్వితీయమైన విశ్రీ సాథే పేర్కొన్నారు

110 దేశాల నుండి 500 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.అంతర్జాతీయ ఉద్రిక్తోపశమనాన్ని పటిష్టం చెయ్యడం, పంచశీల సిద్ధాంతం అమలులో వచ్చే అర్థం కులను తొలగించడం లాంటి అత్యవసర విషయాలపై సుహృద్భావపూర్వకమైన వాతావరణంలో చర్చలు జరిగాయి

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికపై చర్చ

న్యూఢిల్లీ, జనవరి 20

రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను కాంగ్రెసు కార్యవర్గం నేడు చర్చించింది.

ప్రధాని శ్రీమతి గాంధీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవరాజ్ అర్స్ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ యిరువురు వైస్ అధ్యక్షులు వి. దాదాన్, కమలాపతి త్రిపాఠీ సి సుబ్రహ్మణ్యం, పి సి. సేథీ, చంద్రజిత్ యాదవ్‌లు వున్నారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనపర్చుకొని అభివృద్ధి పర్చాలి

1926వ సంవత్సరంలో చిన్నశాస్త్రీయ పరికరాలు తయారుచేసే సంస్థగా ఉపాధ్యాయులు శ్రీ అయ్యగారి రామమూర్తి పంతులు గారిచే స్థాపించబడిన ఇండస్ 'ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ దక్షిణభారత దేశంలోనే గాక, యావత్తు భారతదేశంలో అతి విఖ్యాతతో అతి సున్నితమైన శాస్త్రీయ పరికరాలు, దేశరక్షణకు ఉపయోగపడు దూరదర్శిని యంత్రాలతోసహా అనేక రకాల పనిముట్లు తయారుచేసే సంస్థగా అభివృద్ధి చెందింది.

భారతదేశంలో, పంజాబ్‌లో అంబాల, పరోకటి రెండు ప్రదేశాలలో మాత్రమే యిటువంటి సంస్థలున్నాయి. 1948 సంవత్సరంలో ఈ పరిశ్రమ చల్లపల్లి జమీందారు మేనేజిమెంటుకిందకు వచ్చింది. ఈ పరిశ్రమలో 700 మంది కార్మికులు 200 సూపర్‌వైజర్లు గుమాస్తాలతో చాలా అభివృద్ధి చెందింది. దేశంలో 6 ప్రాంతాలు ఇక్కడ తయారయిన శాస్త్రీయ పరికరాలు అమ్మడానికి వివిధ ప్రాంతాలలో పనిచేస్తు వున్నాయి.

కార్మికుల నిపుణతను, క్యాగీలాన్ని, చైతన్యాన్ని వినియోగించుకొని పరిశ్రమను అభివృద్ధి చేయుటకు బదులు మేనేజిమెంటు తలబిరుపు బుద్ధితో 1971 లో పరిశ్రమను మూసివేశారు

కార్మికుల, ప్రజల ఆందోళన ఫలితంగా 8 మాసాల అనంతరం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు మరియు రెగ్యులేషన్ యాక్టు 1951 క్రింద మేనేజిమెంటును కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది.

1972 జులై 17న కంపెనీతిరిగిప్రారంభింపబడింది కార్మికులు చైతన్యంతో తమ నిపుణతను శక్తిని వినియోగించి కంపెనీ అభివృద్ధికి అనేక రకాల కృషిచేసి వుత్పత్తిని అనేక రెట్లు పెంచారు. కేంద్ర ప్రభుత్వం మేనేజిమెంటును స్వాధీనం చేసుకోక పూర్వం వున్న అతి స్వల్ప జీతాలతో నికృష్ట జీవితం గడుపుతూ కంపెనీ అభివృద్ధికి పాటు పడ్డారు.

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు అండ్ రెగ్యులేషన్ యాక్టు సెక్షన్ 18 బి ప్రకారం పాత మేనేజిమెంటు వారందరినీ తొలగించి, కొత్తవారిని, పాత మేనేజిమెంటుతో సంబంధంలేని వారిని నియమించారి శ్రీ డి యం. స్వామిగారిని ఆదరైజ్డు కంట్రోలరుగా మాత్రం కేంద్ర ప్రభుత్వం నియమించింది. మిగిలిన వారంతా అంటే పూర్వం కంపెనీ దివాలా తీసి మూతపడుటకు కారకులైన వారంతా యథా స్థానాలలో వున్నారు. మేనేజిమెంటును కేంద్ర ప్రభుత్వం 5 సంవత్సరాలు తీసుకొన్నదనేది మాత్రమే కాని, పాత పద్ధతులు కొనసాగుతున్నాయి ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి, ఎఐటియుసి ద్వారా సైంటిఫిక్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ అనేక వ్యాయాలు తెచ్చింది. కాని పరిస్థితి చర్యలు తీసుకోలేదు చాలాకాలం వరకు ప్రభుత్వ ధనంతో నడపబడు కంపెనికి క్వాలిఫైడ్ ఎకౌంటును నియమించ లేదు కనీసం ఎ. కాం చదివిన వారుకూడా లేరు లెక్కలు సరిగా రాని గుమాస్తాతో ఈ వ్యవహారం నడిచింది. రక్షణతో వుత్పత్తి మంత్రిత్వశాఖ నుండి కొంతకాలం గడిచిన తర్వాత ఒక క్వాలిఫైడు ఎకౌంటు ఆఫీసరును బదలు పంపించారు. కాని లోగడ నుండి కొనసాగుతున్న పాత మేనేజిమెంటు ఆఫీసర్లు వారిని కొనసాగనివ్వక బలవంతాన యిక్కడ నుండి వెళ్ళిపోయేటట్లు చేశారు. తర్వాత మరెవ్వరినీ నియమించలేదు.

అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ కనీస సౌకర్యాలు కూడాలేని సంస్థలో స్వల్పవేతనాలతో కార్మికులు కంపనీ అభివృద్ధికి వుత్పత్తిని నాలుగైదు రెట్లు పెంచారు. ఈ ఎత్తయం కంట్రోలరు స్వామిగారు కేంద్ర ప్రభుత్వానికి పంపిన రిపోర్టులలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కంపెనీ మేనేజిమెంటును కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నప్పుడు 80 వేల రూపాయలు అప్పువున్నట్లు యిప్పుడు వడ్డీతో 1 లక్ష 20 వేల వరకు పెరిగినట్లు తెలుస్తుంది. కార్మికులు ఎంత కష్టించి పనిచేసినా వారి శ్రమ వడ్డీ క్రింద స్వాహా అవుతోంది కార్మికులు బాధలకోర్చి కష్టించి కంపెనీ అభివృద్ధికి కృషిచేస్తువుంటే కంపెనిని దివాలా తీయించి మూసివేయుటకు కారకులైనవారు దీని లాభాన్ని పొందుతున్నారు 1 77 జులైలో కేంద్ర ప్రభుత్వం లోగడ మేనేజిమెంటు తీసుకున్న గడువు పూర్తి అవుతుంది. కంపెనీ మేనేజిమెంటు మాత్రమే కాకుండా పూర్తిగా కంపెనిని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అభివృద్ధి పరచి కార్మికుల నైపుణ్యాన్ని దేశ రక్షణ అవసరాలకు కావలసిన వుత్పత్తిని పెంచుటకు వినియోగించాలి పరిశ్రమ అభివృద్ధి దేశావసరాలకు చాలాముఖ్యం, కాని కంట్రోలరు దీనికి యింతపరకు ఎటువంటి చర్యలు తీసుకొన్నారో తెలియదు. ఎంప్లాయీస్ యూనియన్ గత నాలుగేళ్ళుగా కంపెనిని పూర్తిగా ప్రభుత్వంతీసుకోవాలనిఆందోళన చేస్తోంది కాని కొంతమంది స్వార్థపర వర్గాలు పూర్వపు కంపనీ దివాళాకు కారకులైన శక్తులూ దాగుపడిన కంపెనీని తిరిగి తాము పొందాలని అనేక రకాల కుట్రలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కృష్ణాజిల్లా పారిశ్రామికంగా చాలా వెనుకబడి వున్నది. నిపుణత కలిగి సంపదితంగా అధునిక దేశ రక్షణకు వినియోగపడు పరికరాలను వుత్పత్తిచేయు శక్తి కలిగివున్న కార్మికవర్గం శక్తిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిపరచాలి. లాభాలు దృష్టిలో పెట్టుకొని దూరాభ్యాస లక్షణాలు పూర్తిగా కలిగివున్న శక్తులకు తిరిగి అప్పగించుట మాత్రం జరగకూడదు.

ప్రస్తుతం కంపెనీ ప్రభుత్వ రంగమూ కాదు. ప్రయివేటు రంగమూ కాదు. త్రిశంఖుస్వర్గంలోవుంది. లోగడ స్టాండింగు ఆర్డర్లు సరిపెండు చేయబడ్డాయి. వాటిస్థానే కొత్త స్టాండింగు ఆర్డర్లులేవు, నిబంధనలు లేకుండా, గైడులైన్సులేకుండా సర్వీసు పరిస్థితులను కొనసాగిస్తున్నారు. ఎంప్లాయీస్ యూనియన్‌వు మేనేజిమెంటుకు 1975 లో కుదిరిన ఒడంబడిక 1-4-74 నుండి అమలులోకి వచ్చి 31 3.77 తో పూర్తి అవుతుంది. ఎంప్లాయీస్ యూనియన్ కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారము గుర్తింపబడిన సంఘము. కార్మికులకు పూర్తిగా సంతృప్తికరంగా లేకపోయినా, పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను గమనించి ఒడంబడికను అంగీకరించారు.

ప్రైవేటు అను పేరుతో 140 మంది యువకులు బి. టి. ఐ. వుత్తీర్ణులైన వారు ఎని చేస్తున్నారు. వీరు అందరూ కార్మికుల మాదిరి ఉత్పత్తిలో పూర్తిగా పాల్గొని పని చేస్తున్నారు. నిపుణత లేని అర్థ నిపుణత కలిగిన కార్మికులతో పాటు వీరి శక్తియుక్తి ఉత్పత్తిలో వినియోగపడుతోంది

ఒక సంవత్సరం వీరికి ఎటువంటి జీతం లేదు. రెండవ సంవత్సరం రు 60, మూడవ సంవత్సరం 75 రూపాలు నాల్గవ సంవత్సరం 110 రూపాలు మొత్తం అన్నిటికి కలిపి పొందగలిగారు దీనినిబట్టి కార్మికులు ఎటువంటి పరిస్థితుల్లో పనిచేస్తున్నారో స్పష్టమవుతుంది. దీర్ఘాందోళన ఫలితంగా గత నెలలో వీరికి నెలకు అన్నికలిపి 180 రూపాలు నిర్ణయించబడింది.

దేశంలో యింజనీరింగు పరిశ్రమలో కార్మికులు పొందుతున్న కనీస సౌకర్యాలు సహితం యీ పరిశ్రమలో అమలు పర్చక పోవుట విచారకరం.

కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను గమనించివెంటనే కంపెనిని పూర్తిగా తీసుకొని అభివృద్ధిచేయుటకు తగు చర్యలు తీసుకోవాలి.

కార్మికులకు న్యాయంగా రావాల్సిన జీతాల స్కేళ్లు తదితర సౌకర్యాలు కలుగచెయ్యాలి.

దీర్ఘకాలంగా పని చేస్తున్న 130 మంది కార్మికులను పర్మినెంటుచేసి మిగిలిన కార్మికులతోపాటు అన్ని సౌకర్యాలు వారికికూడా వర్తింపచేయాలి.

భారత దేశంలో అతి సున్నితమైన శాస్త్రీయ పరికరాలు తయారు చేసి ప్రభుత్వానున్న నాలు, ఐదు సంస్థలు పొందిన కార్మికులు యీ సంస్థలో పని చేస్తున్నారు. ఆంధ్రప్రజ అందరికి గర్వకారణమైన యీ పరిశ్రమను మూసి వేయకుండా అభివృద్ధి చెంది దేశభవిష్యత్తును తీర్చిదిద్దుటలో దేశ రక్షణ పరికరాలు వుత్పత్తి చేయుటం ద్వారా దేశరక్షణకుసహాయపడి దేశభక్తిలో తగుపాత్ర వహించుటకు పూనుకోవాలి. కార్మికుల ఆర్థిక సమస్య మాత్రమేకాదు. ప్రజలందరికి సంబంధించినది. కంపెనీని మూసివేసినపుడు కార్మికులు ప్రజలు ఏకకంఠంతో ఆందోళనచేసి కేంద్ర ప్రభుత్వంతో మేనేజిమెంటును స్వాధీనం చేసుకొనేటట్లు చేసిన శక్తు లన్నీ తిరిగి రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా బలంగా కృషి చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం కంపెనీని పూర్తిగా తీసుకొని అభివృద్ధి పరచేందుకు తర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మోదుమూడి శ్రీహరిరావు

సహాయ కార్యదర్శి, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి

మేడపాడులో రిక్షాలు పంపిణీ

మంత్రి సుబ్బారావుచే

నర్సాపురం, జనవరి 21

నర్సాపురం తాలూకా మేడపాడులో ఇటీవల సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు బహీనవర్గాలకు రు. 34750 విలువ చేసే రిక్షాలు, ఇస్త్రీపెట్టెలు, కుట్టుమిషన్లు పంపిణీ చేసారు.

పశ్చిమ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ సాలె వెంకట్రావు అధ్యక్షత వహించారు

సర్పంచ్ శ్రీ అడ్డాల వెంకటరత్నం స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ పరకాల శేషావతారం 20 అంశాల కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు.

శిరగారపల్లిలో కూడా సన్నకారు రైతులకు రు 20 వేలు సొమ్ముకు రుణ పత్రాలను అందచేశారు

పాలకొల్లు కాలేజి విద్యార్థుల్లో బి. ఎ, బి కాం బి యస్. సి. తరగతుల్లో ఎక్కువ మార్కులు పొందినవారికి స్కాలర్‌షిప్పు నిమిత్తం తన కుమారుడు కీ॥శే॥ అల్లు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం రు 5 వేలు శ్రీ అల్లు రామలింగయ్య విరాళం ప్రకటించారు.

మున్సిపల్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలను పొందిన వారికి కూడా రోలింగ్ షీల్డు ఇవ్వడానికి నిర్ణయించుకొన్నట్లు శ్రీ అల్లు రామలింగయ్య చెప్పారు. (వి.వి)

కదిరిలో ఇళ్ళులేని పేదల సంఘం ఏర్పాటు

కదిరి, జనవరి 21

ఇటీవల కదిరి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. ఇస్మాయిల్‌ఖాన్ అధ్యక్షతన పిక్కిలి వెంకట్రమణ ఇంటి వద్ద కదిరి తాలూకా ఇండ్లులేని పేదవారి సరఘ సర్వసభ్య సమావేశం టీవర్ శ్రీ క్రిష్టన్న అధ్యక్షతన జరిగింది.

తర్వాత ఆర్. ఇస్మాయిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని పేదలోవట్టిందడానికి అభివృద్ధి నిరోధకులు చేస్తున్న ప్రయత్నాలను వివరించి చెప్పారు. 20 అంశాల కార్యక్రమాన్ని తు. చ. తప్పకుండా అమలు జరిపినటయితే ప్రతి పేదవానికి ఒక ఇంటి జాగా తప్పని సరిగా లభించగలదని చెప్పారు.

తదుపరి 200 మంది ఇండ్లు లేని పేదవారుకు కదిరి తాలూకా ఇండ్లు లేని పేదవారి సంఘము ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘానికి 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సంఘానికి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఆర్. ఇస్మాయిల్‌ఖాన్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. విశాలమైన తాలూకా కాబట్టి ఉపాధ్యక్షులుగా 5 మందిని, కార్యదర్శి, సహాయ కార్యదర్శులుగా 5 మందిని, కోశాధికారి, సహాయ కోశాధికార్లుగా 3 గురిని ఎన్నుకున్నారు.

పెకండరీ స్కూళ్ళలో పనిగంటల తగ్గింపుకై విజ్ఞప్తి

పొన్నూరు జనవరి 20

పని గంటలు, బడి దినాలు తగ్గిస్తూ యిటీవల ప్రభుత్వం చేసిన ఉత్తర్వును సెకండరీ స్కూళ్ళకు కూడా వర్తింపచేయాలని యిటీవల యిక్కడ జరిగిన జిల్లా అన్నపై పైమరీ స్కూల్లో జరిగిన సభలో రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సభకు శ్రీ జి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు

సభలో రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. జీవన్, శ్రీ డి ఎానుమంతరావు తదితరులు ప్రసంగిస్తూ ఐక్య ఉద్యమం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాగలవని, అందుకు కృషి జరపాలని కోరారు.

పొన్నూరు సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌కు ఎన్నికలు జరిగాయి

అధ్యక్షులుగా శ్రీ పి. కుమారస్వామి ఉపాధ్యక్షులుగా శ్రీ జి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె దానియేల్, కార్యదర్శిగా శ్రీ పి కమలాకరరావు ఇంకా మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక జేశారు

ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని 1 20 కి తగ్గించాలని, ఎయిడెడ్ స్కూలు టీచర్లకు కుటుంబ సహాయనిధి పథకం అమలు చేయాలని కోరుతూ తీర్మానించారు.

20 అంశాల కార్యక్రమం అమలుకు కృషి

అమలాపురం, జనవరి 21

20 అంశాల కార్యక్రమం అమలుకు పేద ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని యువతరం కూడా ఈ కృషిలో పూర్తిగా పాల్గొనాలని అమలాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

అంబాజీపేటలో సంక్రాంతి పేదకళల సందర్భంగా యువజన సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు

అటల పోటీలు అనంతరం జరిగిన ఈ బహిరంగ సభకు తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. నాగభూషణం అధ్యక్షత వహించారు

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ నేలపూడిసూరన్న, శ్రీ ఎండు సూర్యారావు ప్రభృతులు ప్రసంగించారు.

విద్యావిషయాలపై ఒంగోలులో సదస్సు

ఒంగోలు, జనవరి 21

స్థానిక హెచ్. సి. ఎం. కళాశాలలో రాష్ట్ర స్థాయి విద్యా విషయాల కార్యక్రమం క్రింద ఏర్పాటుచేయబడిన జిల్లా స్థాయి సదస్సుకు రాష్ట్ర విద్యా విషయాల పరిశోధనా, శిక్షణా మండలి డిప్యూటి డైరెక్టర్ శ్రీ కె వి. రంగారెడ్డి ఈ నెల 17న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాస్ రూమ్ శిక్షణను మెరుగుపరచటమే ఈ సదస్సు లక్ష్యమని అన్నారు. అన్ని రంగాలలో గణనీయమైన పురోగతి జరుగుతున్నదని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు చేయవలసిన కృషి ఎంతోవుందని చెప్పారు. ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి అన్ని రంగాలలో సోమరితనాన్ని తొలగించటానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఉమ దేవి ఉన్నిసా బేగం సదస్సుకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ పరీక్షల డిప్యూటి కమిషనర్ శ్రీ టి. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇన్ సర్వీసు మార్పులు ప్రాధాన్యతను వివరించారు.

అంతకుముందు గజిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మదన్ మోహన్ స్వాగతం చెప్పారు గజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీమతి పద్మావతి వందన సమర్పణచేశారు.

వరదబాధితులకు విరాళం

ఒంగోలుకి చెందిన లైఫ్‌స్టాక్ ఆఫీసర్సు అసోసియేషన్ నిధి కింద మొదటి దస్తాగా రు. 1061 లను ముఖ్యమంత్రి వరద బాధిత సహాయ నిధికి విరాళంగా యిచ్చారు. ఈ మొత్తాన్ని లైవ్‌స్టాక్ ఆఫీసరు శ్రీ ఎం. వై. ఎల్. నరసింహారావు డ్రాఫ్టు ద్వారా జాయింట్ డైరెక్టర్‌కు అందజేశారు.

సూరారెడ్డిపాలెంలో సాంస్కృతిక కార్యక్రమం

సంక్రాంతి ఉత్సవాలు సందర్భంగా సూరారెడ్డిపాలెం యూత్‌క్లబ్‌వారు గ్రామంలో ఈ నెల 14న సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి డి ఒ శ్రీ వి. కోటేశ్వరరావు, తాలూకా ప్రజా సంబంధాల అధికారి శ్రీ సి. నాగేశ్వరరావు ప్రసంగించారు. అంతకు ముందు యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ శ్రీహరినాయుడు కార్యదర్శి నివేదిక చదివారు. (వి. వి.

దేవంపల్లి గ్రామంలో ప్రదర్శన

కరీంనగర్, జనవరి 21

కరీంనగర్‌జిల్లా హుజూరాబాద్ తాలూకా దేవంపల్లి గ్రామంలో ఈ నెల 10 వ తేదీన 300 మంది రైతు వ్యవసాయ కార్మికులు ప్రదర్శన జరిపారు. దప్పు వాయిద్యాలతో ప్రదర్శన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. లక్ష్మీనారాయణ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

ఆహారధాన్యాలదోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, నిత్యజీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పండలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

అనంతరం జరిగిన రైతు వ్యవసాయ కార్మికుల విస్తృత సమావేశంలో శ్రీ లక్ష్మీనారాయణ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు.

తాలూకా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణ విషయాలపై ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేశారు. కమిటీ కన్వీనర్‌గా శ్రీ జి. వెంకటరాములును ఎన్నుకున్నారు.

"శ్రీకాకుళం న్యూస్"

శ్రీకాకుళం, జనవరి 21

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న "శ్రీకాకుళం న్యూస్" అను తెలుగు దినపత్రిక శ్రీకాకుళంనుండి వెలువడనున్నది. ప్రతినెల 1 వ తేదీన 16వ తేదీన ఈనపత్రిక వెలువడుతుంది.

బుర్రకథ కళాకారుడు శ్రీ కొలిశెట్టి పెంటయ్య మృతి

నర్సాపురం, జనవరి 21

పశ్చిమగోదావరిజిల్లాలో ప్రముఖ కళాకారుడుగా పేరు పొందిన శ్రీ కొలిశెట్టి పెంటయ్య జనవరి 14 వ తేదీన మృతి చెందారు వీరి వయస్సు 80 సంవత్సరాలు వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒకకుమారుడు వున్నారు. వీరు వీరాభిమన్యు, మహారథి కర్ణ బుర్రకథల్ని రచించారు. మాభూమి నాటకంలో ఎల్లమందపాత్రను ధరించారు. కష్టజీవి బుర్రకథ ఎక్కువగా చెప్పారు.

1941 లో వీరు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు కళాకారుడుగా తన జీవితాంతం కృషిచేశారు 1976 లో జిల్లా ప్రజానాట్యమండలి సభలో సన్మానం పొందారు

నర్సాపురం తాలూకా లింగపోయిన తర్లలో స్వగృహంలో మృతి చెందిన వీరి అంతిమ యాత్రలో కమ్యూనిస్టు,మార్క్సిస్టు పార్టీలకుచెందిన వలువురు పాల్గొని ఎర్ర జండాలతో మృత దేహాన్ని ఊరేగించారు.

వారి మృతికి తాలూకా కమ్యూనిస్టు సమితి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసింది.

పత్రికలు

శింగరాయ కొండలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఆపాలి

మహాశయా!

హైదరాబాద్, మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలును యింతకు ముందు శింగరాయ కొండలో ఆపుతూ, ప్రస్తుతము ఆపడము లేదు యీ మధ్య కావలి పురజనులు కొరికపై కావలిలో ఆపుతున్నారు శింగరాయ కొండ కందుకూరు డివిజనులో రైల్వే ప్రాధాన్యత కలిగిన స్టేషన్. హైదరాబాద్ వెళ్ళే ఆర్ టి సి. బస్సులు సకాలానికికాక, ఒక్కొక్క రోజు ఆగిపోతూ యుండటం బట్టి ప్రయాణీకులు ఎక్కువ మంది ఈ రైలుకు అటు హైదరాబాద్, యిటు మద్రాసుకు వెళ్ళేవారు. అనేక మంది వుద్యోగస్తులు, వ్యాపారస్తులు శింగరాయ కొండనుండి హైదరాబాద్‌కి పోతుంటారు. వీరికి శింగరాయకొండ స్టేషన్ చాలా అనువైనది, కనిగిరి, కందుకూరు మొదలగు పట్టణముల నుండి ప్రయాణీకులు హైదరాబాద్ పోవుచుందురు. కాబట్టి సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు శ్రద్ధ తీసుకుని శింగరాయకొండ రైల్వేస్టేషనులో యింతకుముందు మాదిరిగ హైదరాబాద్ అండ్ మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను ఆపాలని కోరుతున్నాను.

ఇట్లు
ఎస్. ఆర్. మహబూబ్,
కందుకూరు.

ఇండ్ల స్థలాలకు పట్టాలకై విజ్ఞ

లేగుంటపాడు, కరవది, వేలూరు, తణుకు యువజనోత్సవాలు

నెల్లూరు, జనవరి 21

నెల్లూరు జిల్లా లేగుంటపాడులో యువజన సమాఖ్య, ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన ఈనెల 12, 13, 14, 15 తేదీలలో వాలుగు రోజులపాటు యువజనోత్సవాలు నిర్వహించబడ్డాయి.

ఈ ఉత్సవాల సందర్భంగా జరిగిన ఆటలు, నాటికలు, ఏకపాత్రాభినయం పోటీలలో సుమారు 100 మందికి పైగా క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

కబడ్డీ, హైజంప్, లాడ్డింగ్, చెస్, క్యారమ్స్, స్లోసైకిలింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్, ఎట్లవందెం, బారికలను మ్యూజికల్ చైర్స్‌లలో పోటీలు నిర్వహించబడాయి గ్రామంలోని యువకులంతా రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా పాల్గొన్నారు. సంక్రాంతి రోజుల్లో యువకులు లాగవుతున్న తాగుడు, జూదాలనుండి ప్రక్కకు మరల్చేందుకు ఈ ఉత్సవాలు ఎంతో తోడ్పడ్డాయి. చదువురాని వారు మొదలు పోస్టుగ్రాడ్యుయేట్ల వరకు పాల్గొన్నారు. కళాపోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీ సి. వి. సుబ్బరామయ్య, శ్రీ టి. పోలయ్య, శ్రీ యానాదిరెడ్డిలు వ్యవహరించారు.

ఆఖరు రోజున జరిగిన బహిరంగ సభకు గ్రామ సర్పంచ్, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గునుపాటి రామచంద్రయ్య, జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షులు శ్రీ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ సి. వి. సుబ్బరామయ్య, టి పోలయ్య ప్రసంగించారు. క్రికెట్లో గెలుపొందినవారికి శ్రీ గునుపాటి రామచంద్రయ్య, నాటకాల్లో గెలుపొందిన వారికి శ్రీ సి. వి. సుబ్బరామయ్య బహుమతులు అందజేశారు.

జిల్లా ప్రజా నాట్యమండలి నాయకులు శ్రీ కె. చంద్రమోహన్, కృష్ణ, జె సి ఎస్ అమరనాథ్‌లు కూడా యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా యువజన నాయకులు శ్రీ ప్రసాద్ వందన సమర్పణతో యువజనోత్సవాలు ముగిశాయి.

కరవది యువజనోత్సవాలు

ఒంగోలు, జనవరి 21

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా కరవది గ్రామ యువజన సమాఖ్య 25 వ వార్షికోత్సవ సందర్భంగా యీనెల 13, 14 తేదీలలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

13 తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి శ్రీ పోలవరపు శీతారామయ్య యువజన సమాఖ్య ఎతాకా విష్కరణతో కార్యక్రమం మొదలైంది.

రాత్రి హైస్కూలు వద్ద జరిగిన బహిరంగ సభకు గ్రామ సర్పంచ్ శ్రీ పున్నా వెంకటేశ్వర్లు అధ్యక్షతవహించారు.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె ప్రభాకరెడ్డి ఈనాటు కమ్యూనిస్టుపార్టీపై దుష్ప్రచారం చేస్తున్నవారే రాష్ట్రంలో, దేశంలో జరిగిన విచ్ఛిన్నకర ఉద్యమాల్లో పాల్గొన్నవారని, వాటిని ఇతరచిన వత్రికలేనని అన్నారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదవల్లి శ్రీరాములు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు వివరిస్తూ అధిక ధరలను వ్యతిరేకంగా దేశవ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన ఉద్యమ ప్రాముఖ్యతను వివరించారు.

ఇటీవల వచ్చిన తుఫాను వల్ల జిల్లాలో ప్రధాన పంట అయిన పొగాకు పూర్తిగా దెబ్బతిన్నదని అందుకుగాను కనీసం పుగాకు పంటపై వాణిజ్య పన్నును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతు పండించే పంటకు గిట్టుబాటుధర రాబట్టుటకు నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపుకు రైతులు, కూలీలు యువజనులు ఐక్యంగా నిలబడి పోరాడాలన్నారు

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వై వి శింగరావు కూడా మాట్లాడారు.

అనంతరం "పేర్నమిట్ట ప్రజా నాట్యమండలి" శ్రీ రాములు దళం వారిచే "ఎల్లాడి యుద్ధం బుర్రకథ చెప్పబడింది.

4 తేదీ సాయంత్రం యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది.

అనంతరం జరిగిన బహిరంగసభకు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శ్రీ పి శీతారామయ్య అధ్యక్షత వహించారు

ప్రజానాట్యమండలి సభ్యుడు "మాస్టర్ శ్రీనివాస్" 'యువతరం తిరగబడితే" "ఎత్తరా మన ఎర్రజెండా" తదితర ఎన్నో గేయాలు పాడి ప్రజల ప్రసంశలుపొందారు.

రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధానకార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు సభలో ప్రసంగిస్తూ కరవది గ్రామ యువజన సమాఖ్య వారికి అభినందనలు తెలియచేస్తూ యువజన సమాఖ్య నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించారు

అలాగే పరకట్నానికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ ఏదైనా వుండండి అది కమ్యూనిస్టుపార్టీయే అన్నారు

అనంతం గ్రామస్థులు సమస్యపరిష్కారానికి, శ్రీ నల్లూరి వెంకటేశ్వరు సన్మానించారు

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ నున్నా వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు

తెనుగుడు పోటీలలో పిన్నవర్గంగా గెలుపొందిన చిన్నారి కరవది టీముకు రు 100 రన్నవర్గంగా వచ్చిన కరవది టీముకు రు 50 అందజేశారు

వాలీబాల్‌లో పిన్నవర్గ, రన్నవర్గంగా గెలుపొందిన వారికి కప్పులు బహూకరించారు

అనంతరం కరవది ఎడా నాట్యమండలి వారిచే "వరదీయులు" నాటిక ప్రదర్శించారు

వేలూరులో యువజనోత్సవాల ముగింపుసభ

చిలకలూరిపేట, జనవరి 21

గుంటూరుజిల్లా వేలూరు గ్రామంలో యువజనోత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 15 న శ్రీ కట్టా ధనపతిరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

ఏరియా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రహీం స్వాగతం చెప్పారు. గ్రామ సర్పంచ్ శ్రీ కరణం రంగారావు కొంగ్రగుంట రామమూర్తి జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. నాగేశ్వరరావు, శ్రీ వి చంద్రం, గ్రామ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పమిడి సాంబశివరావులు ప్రసంగించారు

ఎ చేతలకు డాక్టర్ వెల్లటూరి పెద్దబ్బాయి, శ్రీ ఏ వెంకట సుబ్బయ్య బహుమతులు సంపిణీచేశారు. గ్రామ యువజన సమాఖ్య పోరాట నిధికి రు 400 విరాళం యిచ్చారు.

చెరుగుడులో ద్వితీయ బహుమతి రు. 50 లను టీము కెప్టెన్ శ్రీ పెండ్యాల బ్రహ్మం యువజన పోరాట నిధికి విరాళంగా యిచ్చారు.

తణుకులో ఆటల పోటీలు

తణుకు, జనవరి 21

సంక్రాంతి పండుగ సందర్భంగా తణుకు పట్టణ యువజన సమాఖ్య ఆధ్వర్యాన జనవరి 13 నుండి 18 వరకు చెరుగుడు, బాల్ బాడ్మింటన్, స్లో సైకిల్ రేస్, పాటల పోటీలు నిర్వహించ బడ్డాయి.

13 వ తేదీ ఉదయం చెరుగుడు పోటీలను పట్టణ యువజనసమాఖ్య గౌరవాధ్యక్షులు శ్రీ సి. హెచ్. చంద్రరావు బాల్‌బాడ్మింటన్ పోటీలను శ్రీ నండూరి నరసింహారావు ప్రారంభించారు. ఆటలపోటీల సందర్భంగా పట్టణంలో పలుచోట్ల తోరణాలు, యువజన సమాఖ్య జెండాలతోను అలంకరించారు.

16 వ తేదీ ఉదయం స్లో సైకిల్ రేస్, సాయంత్రం పాటల పోటీలు జరిగినవి.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ టి. జయరాం ప్రసంగించారు.

విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. ఎస్ ఆర్. శంకర్ వందనసమర్పణతో సభ ముగిసింది.

చెరుగుడు విన్నర్స్‌గా పీతల కృష్ణ (బి) జట్టు, రన్నర్స్‌గా ఎస్. ఆర్. యం. సి. జట్టు. బాల్‌బాడ్ మింటన్ విన్నర్సుగా సాధని ఫైవ్స్, రన్నర్స్‌గా విక్రం ఫైవ్స్, స్లోసైకిల్ రేస్‌లో, బి హెచ్. ప్రసాద్‌కు ప్రథమ బహుమతి, జి. ఎస్. ఆర్. శంకర్‌కు ద్వితీయ బహుమతి, పాటలపోటీలో శ్రీ ఎం. మధుసూదన్‌కు ప్రథమ బహుమతి, జి. ఎస్. భగవాన్‌కు ద్వితీయ బహుమతి, శ్రీ ఏ. వి బ్రహ్మానందంకు కన్సోలేషన్ బహుమతి అభించాయి.

ఈ పోటీలలో విజేతలకు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జరిగే సభలో బహుమతులు ప్రదానం చేయబడతాయి.

సంపూర్ణ భావప్రకటన స్వేచ్ఛ అవశ్యకత

హైద్రాబాద్, జనవరి 21

ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలంటే సంపూర్ణ భావప్రకటన స్వేచ్ఛ అత్యవసరమని న్యూఢిల్లీ నుంచి వెలువడే ప్రముఖ దిన పత్రిక పేట్రియట్ సంపాదకీయంలో ఉద్ఘాటించింది.

ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలంటే ఆర్థిక వ్యతిరేక మురాలు, గ్రూపులు మినహా అన్ని రాజకీయపార్టీలకు తమ అభిప్రాయాలను వ్యక్తీకరించుకొనేందుకు అనుమతించాలని అత్యవసరపరిస్థితిని పూర్తిగా ఎత్తివేయాలని, సెన్సార్‌షిప్ లాటి దుర్యలను రద్దుచేయాలని పేట్రియట్ సూచించింది.

తమ విధానాలను, కార్యక్రమాలను ప్రజలముందు పెట్టాలనుకున్న వారికి ఎన్నికల క్రమం అవకాశం కల్పిస్తుందని ఆ పత్రిక సంపాదకీయం పేర్కొన్నది

యూనిటీ ట్రస్ట్ అమ్మకాలపెరుగుదల

బొంబాయి, జనవరి 21

యూనిటీ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ల అమ్మకాలు 1976 డిసెంబరు 31 తో ముగిసిన ఆరునెలలకాలంలో రు 21.09 కోట్లకు చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో యూనిట్ల అమ్మకాలు 12.18 కోట్లు మాత్రమే యూనిట్ల తిరిగి కొనుగోళ్ళు గత సంవత్సరపు స్థాయిలో రు. 7.95 కోట్ల నుండి ఈ సంవత్సరం రు. 4.11 కోట్లకు తగ్గాయి. ఫలితంగా యూనిట్ ట్రస్ట్‌కు వచ్చిన మొత్తం గత సంవత్సరం రు.4.23 కోట్లకుగాక ఈ సంవత్సరం రు 16.98 కోట్లకు పెరిగింది.

ఈ అర్ధ సంవత్సరం అమ్మకాల మొత్తంలో రు .3.58 లక్షలను విదేశాలలో నివసిస్తున్న 312 మంది పెట్టుబడిగా పెట్టారు. గత సంవత్సరం 112 మంది రు. 71.39 లక్షలు మాత్రమే పెట్టుబడిగా పెట్టారు.

ఈ పథకంలో భాగంలో 1984 లో ప్రారంభించిన బాలల బహుమతి పథకం క్రింద ఈ అర్ధ సంవత్సరంలో రు 34.72 లక్షల మేరకు అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం ఇదేకాలంలో రు 27.63 లక్షల అమ్మకాలు మాత్రమే జరిగాయి.

1976 డిసెంబరు నాటికి 6 లక్షల పద్దుల క్రింద రు. 175.75 కోట్లు విలువగల యూనిట్లు వున్నాయి.

యూనిటికో జతపరిచే భీమా పథకం మంచి పురోగతి సాధించబడింది. ఈపథకం క్రింద 1623 మంది తమ అర్ధ సంవత్సరంలో చేరారు దీనివల్ల రు. 1.53 కోట్ల వ్యాపారం జరిగింది, గత సంవత్సరం ఇదే కాలంలో రు. 87 లక్షల మేరకు 1018 మంది మాత్రమే చేరారు.

శ్రీకాకుళంలో పి.జి. కేంద్రం ఏర్పాటుకై విజ్ఞప్తి

జిల్లా విద్యార్థి సమాఖ్య తీర్మానం

శ్రీకాకుళం, జనవరి 21

శ్రీకాకుళంలో పి. జి కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రంలో విద్యార్థి నిలయం హాస్టళ్ళను నెలకొల్పాలని ఇటీవల ఇక్కడ జరిగిన శ్రీకాకుళం జిల్లా విద్యార్థి సమాఖ్య మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సభ పై మేరకు తీర్మానాన్ని ఆమోదించింది.

అంతకు ముందు రాష్ట్ర విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రాంనరసింహారావు సభను ప్రారంభిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు, విద్యా వ్యవస్థ ప్రజాతంత్రీకరణకు విద్యార్థులలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదులు, దేశంలోని వారి తొత్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో విద్యార్థులు, క్రియాశీలంగా పాల్గొనాలని అన్నారు

అభివృద్ధి నిరోధక శక్తుల వ్యతిరేక పోరాటంలో కలిసి రావలసిందిగా యువజన కాంగ్రెసును భారత జాతీయ విద్యార్థి యూనియన్‌ను విజ్ఞప్తి చేశారు

సమావేశానికి అన్ని తాలూకాలనుండి ప్రతినిధులు హాజరయి చర్చలలో పాల్గొన్నారు

విద్యార్థి నాయకులు శ్రీ బాబురావు ప్రతినిధులను అహ్వానించారు. గతంలో జిల్లా విద్యార్థి సమాఖ్య నిర్వహించిన కార్యకలాపాలు, భవిష్యత్ కార్యక్రమంపై శ్రీ మురళీమోహనరావు నివేదిక సమర్పించారు చర్చ అనంతరం నివేదిక ఆమోదించబడింది

అనంతరం జిల్లా విద్యార్థి సమాఖ్యఅధ్యక్షుడుగా శ్రీ బాబూరావు, కార్యదర్శిగా, శ్రీ మురళీమోహన్‌రావులు ఎన్నికయ్యారు

అనంతరం "కథ మారాలి" అన్ననాటిక ప్రదర్శించబడింది

సదస్సు

విద్యార్థి సమాఖ్య సభ సందర్భంగా "సామాజిక మార్పు కోసం విద్య" అన్న అంశంపై సదస్సు జరిగింది సదస్సుకు దాదాపు 800 మంది హాజరయ్యారు.

వారిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, యితర మేధావులు వున్నారు

రాష్ట్ర విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రాంనరసింహారావు చర్చను ప్రారంభిస్తూ పాఠ్య గ్రంథాలలో ప్రస్తుతం గల ప్రజాతంత్ర వ్యతిరేక సెక్యులర్ వ్యతిరేక సంఘవ్యతిరేక అంశాలను తొలగించాలని అన్నారు. పాఠ్య గ్రంథాలద్వారా శాస్త్రీయ సోషలిజం భావాలను విద్యార్థులలో కల్పించాలని అన్నారు.

మాజీ శాసన సభ్యులు శ్రీ చౌదరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాసౌకర్యాలను మెరుగు పరచాలని అన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ క్యామ్ రావు మాట్లాడుతూ పాలను శక్తులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.

మహిళా సమాజం నాయకురాలు శ్రీమతి దిగుమర్తి కమలమ్మ ప్రసంగించారు.

రాష్ట్రస్థాయి విద్యా సదస్సు

ఈనెల 23న విజయవాడలో

విజయవాడ, జనవరి 21

విజయవాడలో ఈనెల 23వ తేదీ ఆదివారంనాడు కాకాని గిల్డు హాలులో రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు జరుగనున్నది.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ (రిజిస్టర్డ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ ఎసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం, ఆంధ్రప్రదేశ్ యునిసెఫ్ ఉపాధ్యాయిని సంఘం, ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ వందపాయింట్ టీచర్స్ యూనియన్, స్టేట్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ టీచర్స్ గిల్డుల ఆధ్వర్యాన ఈ సదస్సు జరుగనుంది.

సదస్సులో రాష్ట్రంలోనిఅన్నివుపాధ్యాయ సంఘాలు, శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొనబోతున్నారు

కేరళలో 12 లక్షలమంది కొత్త ఓటర్లు

తిరువనంతపురం, జనవరి 21

మార్చిలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో కేరళకు అదనంగా 12 లక్షలమంది ఓటర్లు పార్టాంటారు

కాకా ఓటర్ల జాబితాప్రకారం రాష్ట్రంలో మొత్తం 1,14,1 ,612 ఓటర్లు వున్నారు. 1971 ఎన్నికలనాటికి 1 02 20,080 మంది ఓటర్లే వున్నారు.

ఓటర్ల సంఖ్య పెరుగుదల మూలంగా గతంలో వున్న 19 స్థానాలను 20 స్థానాలకు పెంపుచేశారు. మార్చిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగం సిద్ధంగా వున్నది

ఢిల్లీలో ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి జనవరి 23న ఎన్నికచేసిన ఎలక్టోరల్ అధికారుల సమావేశంలో పాల్గొనేందుకు కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి శ్రీ సుకుమారన్ నాయర్ ఢిల్లీ వెళుతున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో

హిమాచల్‌ప్రదేశ్‌లో యీసారి ఆదనంగా ఒకటిన్నర లక్షలమందికి ఓటుహక్కు లభించింది.

1971 లో వున్న 18 04,765 ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 19 55,620 కి పెరిగిందని అధికార ప్రకటనలో తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్ నుండి లోక్‌సభకు నలుగురు ప్రతినిధులను ఎన్నుకొంటారు.

జనవరి 28 కి మహారాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక

మహారాష్ట్రనుండి లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థుల జాబితాను జనవరి 28 న కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు సమర్పించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ యస్. బి. చావన్ నిన్న బొంబాయిలో తెలిపారు.

మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ యీరోగా బొంబాయి కాంగ్రెసు కమిటీ మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీ విలీనంపై చర్చించటం జరుగుతుందన్నారు.

ఎన్నికలు కావాలని పదే పదే కోరుతూ వచ్చిన ప్రతిపక్షపార్టీలు యిప్పుడు ఎన్నికలకు తగిన వ్యవధి కావాలనటం సబబుగా లేదన్నారు.

ఎన్నికల ప్రచారానికి పూర్తి అవకాశాలు కల్పించటం జరుగుతుందని, అయితే వ్యక్తిగత నిందా ప్రచారానికి, దుష్ప్రచారానికి ప్రతిపక్షాలు పాల్పడరాదని ఆయనన్నారు.

భోబ్రగడే హర్షం

ఎన్నికలు జరపాలనే నిర్ణయం పకాలంగా తీసుకున్న సరైన నిర్ణయమని రాజ్యసభ మాజీ ఉపాధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ నాయకులు శ్రీ బి. డి. భోబ్రగడే ప్రకటించారు

న్యాయమైన, స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణకు తగిన వాతావరణం సృష్టించబడ గలదనే ఆశాభావాన్ని నాగపూర్‌లో ఒక ప్రకటన చేస్తూ వ్యక్తం చేశారు.

తగిన వ్యవధి కావాలని బి. కె. డి

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలకు తగిన వ్యవధిని యివ్వాలనిఒరిస్సా భారతీయ క్రాంతిదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాత్ చంద్రమహాంతీ కటక్‌లో ప్రకటించారు.

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల జాబితాను జనవరి 28 వ తేదీలోగా రూపొందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బినాయక్ ఆచార్య తెలిపారు

ఢిల్లీనుండి తిరిగివచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను అధిష్టానవర్గ ఆమోదం కొరకు జనవరి 31 వ ఢిల్లీకి తీసుకు వెళతానన్నారు.

రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కూడ జనవరి 28న జైపూర్‌లో సమావేశమై అభ్యర్థుల జాబితాను రూపొందిస్తుంది.

ఒక్కొక్క నియోజక వర్గానికి బదులుగు అభ్యర్థుల పేర్లను సూచించ వలసిందిగా జిల్లా కాంగ్రెసుకమిటీలకు పి. సి. సి అధ్యక్షుడు శ్రీ గిరిధర్‌లాల్ వ్యాస్ కోరారు

జైపూర్ నుండి పోటీ చేయవలసిందిగా శ్రీ సంజయ్‌గాంధీని రాజస్థాన్ యువజన న్యాయవాదులు అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది

కాంగ్రెసులో వెయ్యిమంది సోషలిస్టుల చేరిక

బీహారులోని సహర్సా జిల్లాకు చెందిన వెయ్యిమంది సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ జాతీశ్వర ప్రసాద్ మండల్, శ్రీ గులాం ముస్తాఫాల నాయకత్వాన కాంగ్రెసులో చేరిపోయారు.

ఈ సమాచారాన్ని ఇటీవల శ్రీ మండల్‌తో, పాటు ప్రధానిని కలుసుకున్న పార్లమెంట్ సభ్యులు శ్రీ కుణానంద్ రాహూ ఢిల్లీలో ప్రకటించారు

దక్షిణాఫ్రికా ప్రధానితో రిచర్డు చర్చలు

కేప్‌టౌన్ : రొడీషియా సమస్యకు రాజీ పరిష్కార సాధనకు కృషి చేస్తున్న బ్రిటన్ రాయబారి ఐవర్ రిచర్డు దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రి జాన్ వర్స్టర్‌తో చర్చించారు.

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి ప్రభుత్వ దమనకాండ

దక్షిణాఫ్రికా నేషనల్ కాంగ్రెస్ నాయకుడు మూసాముల్లా వెల్లడి

తిరువరూరు, జనవరి 21

అమెరికా తదితర పశ్చిమదేశాలు దక్షిణాఫ్రికాను కీలకమైన సైనిక స్థావరంగా మార్చాలని ప్రయత్నిస్తున్నాయని, ఆ దేశ సంపదను కొల్లగొడుతున్న శ్వేతజాతి ప్రభుత్వాన్ని సామ్రాజ్యవాద దేశాలు బలపరుస్తున్నాయని ఈనెల 19న ఇక్కడ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కాలేజీలో చిత్తూరుజిల్లా శాంతి - సంఘీభావ సంఘం ఏర్పాటుచేసిన సభలో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మూసా ముల్లా ప్రసంగిస్తూ తెలియచేశారు.

సభకు దీపారు భూతీగవర్నర్ శ్రీ ఆనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

చిత్తూరుజిల్లా శాంతి సంఘీభావ సంఘం కార్యదర్శి శ్రీ పి. ధర్మారావు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర శాంతి సంఘీభావ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు శ్రీ మూసాముల్లా ఉపన్యసిస్తూ జీవితాన్ని పరిచయం చేశారు.

సభలో రాష్ట్ర అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వాసిలా గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలోవున్న బంగారం, రత్నాలు, యురేనియం, తదితర ఖనిజాలను బహుళజాతి కంపెనీల ద్వారా సామ్రాజ్యవాద దేశాలు తరలించుకు పోతున్నాయని, దక్షిణాఫ్రికా ప్రజలు స్వాతంత్ర్యానికై జరిపే పోరాటంలో సామ్రాజ్యవాది ఏంటిల్లు ఓడిపోవడం తథ్యమని అన్నారు.

నెల్లూరులో

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మూసాముల్లా నెల్లూరు వచ్చిన సందర్భంగా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో సభ జరిగింది

సభకు డా॥ మదుసూదన రెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కేంద్రకమిటీ అధ్యక్షులు శ్రీ ఆనంభక్తవత్సలరెడ్డి శ్రీమూసాముల్లాకు ఆహ్వానం చెబుతూ దక్షిణాఫ్రికా పోరాటానికి పూర్తి తోడ్పాటును ప్రకటించారు.

సభలో శ్రీ మూసాముల్లా ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి ఎక్రుత్వం దేశభక్తులను అమానుషంగా హింసిస్తున్నదని, వేయిమందికి పైగా దారుణంగా హత్యగావింప బడ్డారని, నల్లరంగు జాతి ప్రజల కనీస ప్రాథమిక హక్కులను కూడా కాల రాస్తున్న ఓర్స్టర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ విముక్తికి ఉద్యమం ఉధృతరూపం దాల్చిందని ఆయన తెలిపారు

స్వాతంత్ర్యం అనే పదాన్ని ఉచ్చరించిన ప్రతి దేశభక్తుడ్ని కమ్యూనిస్టు అని ముద్రవేసి, అరాచక వాదిగా చిత్రించి హతమార్చడము జరుగుతున్నదని, ఈ ఘాతుకమైన దమన కాండను వ్యతిరేకిస్తూ ప్రజలు ఐక్యముగా నిలచి స్వాతంత్ర్యముకొరకు పోరాడుతున్నారని, ఈ పోరాటం విజయం కాకతప్పదని ఆయన అన్నారు.

శ్రీ మూసాముల్లా ప్రసంగాన్ని శ్రీఅర్ సుందరరావు తెలుగులోకి అనువాదం చేశారు

సభలో శ్రీ యుచలు యం. ఎట్టాబిరామిరెడ్డి వానిలాల గోపాలకృష్ణయ్య, జి నాగేశ్వరరావు, యం. సుందరాచారి, రత్నం రాయప్ప, మహమ్మద్ హైదర్ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

సభలు - సమావేశాలు

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు సమితి మహాసభ భద్రాచలం కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో ఈనెల 28 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుంది

గ్రీక్ ప్రశంస

(1 వ పేజీ తరువాయి)

పరస్పర ప్రయోజనం సూత్ర ప్రాతిపదికపై సహకారాన్ని అభివృద్ధి పరచుకోవడం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండడం, ఉమ్మడి సమస్యలు పరిష్కృతిలో పరస్పరం సహకరించుకోవడం అని ఆయన అన్నారు.

భారత్‌తో ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో సహకారాన్ని విస్తరించడంపట్ల తమకు అనాసక్తి వున్నదని ప్రస్తుత సహకార స్థాయి మరింత వృద్ధిచెందడానికి అవకాశం కల్పించే నిర్ణయాలు తీసుకోడానికి తన భారత్ పర్యటన ఉపయోగ పడుతుందని ఆయన వివరించారు.

భారతదేశం సాధించిన గణనీయమైన సామాజిక, ఆర్థిక పురోగతిని ప్రశంసించారు

ఎడ్వర్డ్ గిరెక్ 1970 లో పార్టీ ప్రథమ కార్యదర్శి అయింది లగాయతు వర్తమాన దేశాల్లో పర్యటించడం ఇదే మొదలని సమాచార్ కథనం.

ఉభయ సంబంధాలనూ మరింత పటిష్టం చేయడానికి, ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరిచడానికి తాను భారత్‌లో పర్యటించబోతున్నానన్నారు.

భారత్ వర్తమాన దేశాల్లో కెల్లా పెద్దది కావడం, అణ్వస్త్రికంపై భారత్ తమకు అత్యంత సన్నిహితంగావుండడంకూడా తన భారత పర్యటన నిర్ణయానికి మరో కారణమన్నారు.

పరస్పర సంఘీభావం

మన ఉభయ దేశాలు సాంతంత్ర్యం కోసం పోరాటం జరిపిన సందర్భంలో ఉభయుల మధ్య పరస్పర సంఘీభావం, మైత్రి, సానుభూతి ప్రవర్తిల్లాయని 1939 సెప్టెంబరులో నాజీజర్మనీలు పోలెండ్ పై దాడి జరిపినపుడు జవహర్‌లాల్ నెహ్రూ తీవ్రంగా ఖండించారని ఆయన బంధన పరస్పర సంఘీభావ, మైత్రి, సానుభూతికి దక్కని నిదర్శన అని గీరిక్ ప్రస్తుతించారు.

జీవనంలోని అన్ని రంగాల్లోనూ భారత్ పోలెండ్‌లు మైత్రీ సంబంధాలను విస్తరించ చేసుకుంటున్నాయని, ముఖ్యంగా గత పాతికేళ్లుగా ఆర్థిక రంగంలో సంబంధాలు గణనీయంగా అభివృద్ధిచెందాయని వివరించారు. 1973 నుంచి ఉభయ దేశాల వాణిజ్య పరిమాణం మూడురెట్లు పెరిగిన విషయాన్ని ప్రత్యేకించి పేర్కొనవున్నారు

ఆసియాలో శాంతి స్థాపన కర్యరిను, అభివృద్ధి కార్యక్రమాలను తామెల్లప్పుడూ బలపరిస్తున్నామన్నారు

ఇటీవల భారత - పోలెండ్ ఆర్థిక సంయుక్త కమిషన్ సమావేశాన్ని ప్రస్తావిస్తూ ఈ చర్చలు నిర్మాణాత్మకంగా ఫలప్రదమైనవిగా ఉన్నాయన్నారు.

యూరప్‌లో ఉద్రిక్తతల ఉపశమనం పోలెండ్ ఆర్థిక వ్యవస్థ యూరప్ కమ్యూనిస్టు పార్టీల మహాసభ ప్రభావం, ఈ వగైరా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన సమాధానాలిచ్చారు

1974 లో ఉభయదేశాలు చేసుకున్న వాణిజ్య, చెల్లింపుల ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ ఉభయదేశాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన పరిష్కారమార్గం అది అన్నారు.

హెల్సింకీ ప్రకటన

హెల్సింకీ ప్రకటనను యూరప్‌లో శాంతి 'మేగ్నాకార్టా' అభివర్ణిస్తూ సామ్యవాదులు, కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులు ఎంతగా భగ్నం చేయడానికి ప్రయత్నించినప్పటికీ యూరప్‌లో ఉద్రిక్తతల ఉపశమనం ఒక వాస్తవంగా పరిణమించిందన్నాడు.

హెల్సింకీ తీర్మానాలకు యూరప్ రాజకీయ ర

ఈజిప్ట్ ప్రదర్శకులలో 43 మంది దుర్మరణం

ఆర్థిక సాయానికై అమెరికాకు కైరో విజ్ఞప్తి

కైరో, జనవరి 20

అహార ధరలు పెంపుపై తీవ్ర నిరసన ప్రదర్శనలను ఎదుర్కొన్న ఈజిప్టు నేడు అంతర్జాతీయ ఆర్థిక సాయానికై విజ్ఞప్తి చేసింది

కైరో, అలెగ్జాండ్రియా తదితర నగరాలలో రెండు రోజులపాటు జరిగిన అధిక ధరల వ్యతిరేక ప్రదర్శనలలో 43 మంది మరణించారు 600 మందికి పైగా గాయపడ్డారని "అల్ అహ్రాం" పత్రిక వెల్లడించింది.

విరసన ప్రదర్శనల ఫలితంగా ధరల పెంపును సాదాత్ ప్రభుత్వం నిలిపివేసింది పార్లమెంటు ఇన్టిటీట్ ప్రణాళిక కమిటీ ఈ విషయాన్ని పరిశీలిస్తోంది.

దేశ ఆర్థిక సమస్యల పరిష్కారానికి సాయపడవలసిందిగా అంతర్జాతీయ ద్రవ్య నిధి అమెరికా యూరప్, అరబ్ మరి దేశాలు కేరళాలని ఈజిప్టు కోరియున్నట్లు వెలువిశ్వాసిక ఈ కమిటీ నిర్ణయించింది

ఇజ్రాయిల్‌తో యుద్ధాలకై 40 బిలియన్ డాలర్లు కోల్పోయిన ఈజిప్టుకు ఒక బిలియన్ ఈజిప్షియన్ పౌండ్లు అవసరమని అధికారులు తెలిపారు

కైరోను దగ్ధం చేయడానికి జరిగిన పథకాన్ని భగ్నం చేశామని ఇన్నాళ్ళ ఇంతకు దళాలు పిన్న భగ్నం చేశాయని దేశీయాంగమంత్రి సయద్ ఫహ్మీ అన్నారు.

రాజధాని కైరో అంతటా గత రాత్రి టాంకుల గస్తీ ఏర్పాటైంది

ప్రదర్శనలు జరిగినచోట ఉదయం టాంకులు కనిపించాయి హెలికాప్టర్ హోటల్ చేసినవి సాదాత్ అధికార నివాస గృహం వద్ద అనేక టాంకులుంచారు

పరిస్థితిని అదుపులకి తెచ్చేందుకు భద్రతా దళాలకు సాయపడే దృష్ట్యా రెండు కంపెనీల మోటారైజ్డ్ పదాతిదళాలు, షాక్ ట్రూప్‌లను, మిలిటరీ పోలీసులను రప్పించారు

పలుచోట్ల ప్రదర్శనలు

ఎగువ ఈజిప్టులో నేడు ప్రదర్శనలు జరిగాయని పత్రికలు తెలిపాయి. కైరో, అలెగ్జాండ్రియాలో కార్మికులు ప్రదర్శనలు జరిపారు కైరోలో పోలీసు కేంద్ర కార్యాలయంపై ప్రజలు దాడి జరిపారు

నైల్ డెల్టా, ఘాగాడిగ్, ఫాక్వస్, సూయెజ్ మన్సూరాలలో ప్రదర్శనలు జరిగాయి నిన్న ఈ నగరాలలో కర్ఫ్యూ విధించబడింది.

తక్కువ ఖర్చుతో నిర్మించిన గృహం ప్రదర్శన

మద్రాసు, జనవరి 20

ఒక చిన్న కుటుంబం నివసించేందుకు నీలయ్యే 26 28 మీటర్ల ప్లింత్ ఏరియాలో తక్కువ ఖర్చుతో నిర్మించిన గృహాన్ని, "తక్కువ ఖర్చుతో గృహాలు" అన్న అంశంపై అంతర్జాతీయ సెమినార్ సందర్భంగా ప్రదర్శించారు. ఇందులో నివాస గది, వంటపుకునేది, వంటకు, స్నానానికి పాయిఖానా మొదలైన వసతులున్నాయి

ప్రతినిధులను,ఎక్కడికలను ప్రదర్శకులను ఎంతో ఆకర్షించింది ఈ గృహాన్ని అతి తక్కువ ఖర్చుతో నిర్మించారు ప్రయివేట్ ఎజెన్సీ దీన్ని నిర్మించింది నిర్మాణంలో ఎంతో నిపుణత చూపారు ఇది ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుంది

జాతీయ పతాకాల అవనతం

యుగోస్లావియా ప్రధాని మృతికి సంతాప సూచకంగా

విజయవాడ, జనవరి 20

యుగోస్లావియా ప్రధాని టిటెకిక్ మృతికి సంతాప సూచకంగా ఢిల్లీలోనూ, అన్ని రాష్ట్ర రాజధానిల్లోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ గల ప్రభుత్వ భవనాలపై గల జాతీయ పతాకాలను ఈ నెల 21 న అవనతం చేస్తారని యిక్కడ ప్రభుత్వ సమాచార కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వుంది

జనవరి 18 న యుగోస్లావియాలో జరిగిన విమాన ప్రమాదంలో టిటెకిక్ అయన సతీమణి మృతిచెందారు

రాత్రి పనిచేసే బ్యాంకు ప్రారంభం

తిరువనంతపురం, జనవరి 20

కేరళలో మొదటిసారిగా రాత్రి పూట పనిచేసే బ్యాంకు నేడు యిక్కడ ప్రారంభమైంది.

జాతీయం చెయ్యబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నగరంలో వాణిజ్య కేంద్రమయిన దాలై వద్ద బ్రాంచిని ప్రారంభించింది.

అన్ని సౌకర్యాలతో బ్యాంకు సాయంకాలం 4½ గంటల నుండి 8½ గంటల వరకు పని చేస్తుంది

ఆరవ లోక్‌సభకు రాష్ట్రాల వారీ సీట్ల వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 20

ఆరవ లోక్‌సభకు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లోక్‌సభ సీట్ల కేటాయింపు ఈ క్రింది విధంగా వుంది బ్రాకెట్లలో వున్నవి బహిష్కరించిన లోక్‌సభకు చెందినవి

ఆంధ్రప్రదేశ్ 42, (41); అస్సాం 14 14), బీహార్ 54, (54), గుజరాత్ 26 (24), హర్యానా 10, (9), హిమాచల్‌ప్రదేశ్ 4, (4), జమ్మూకశ్మీరు కాశ్మీర్ 6, 6) కర్నాటక 28, (27, కేరళ 20, 19), మధ్యప్రదేశ్ 40, 37), మహారాష్ట్ర 48, 45, మేఘాలయ 1,(2), మణిపూర్ 2, (2) నాగాలాండ్, 1, (1), ఒరిస్సా 21, (20), పంజాబు 13 (13), రాజస్థాన్ 25 23), సిక్కిం 1 (ఇంతకు ముందు లేదు) తమిళనాడు 39 39, త్రిపుర 2 2) ఉత్తరప్రదేశ్ 85 (85) పశ్చిమ బెంగాల్ 44 (40), మొత్తం 520 (508)

కేంద్రపాలిత ప్రాంతాలు: అండమాన్ నికోబార్ దీవులు 1 (1), అరుణాచల్ ప్రదేశ్ 2 1), చండీగఢ్ 1(1), దాద్రా నాగర్‌హవేలి 1 (1) ఢిల్లీ 7 (7), గోవా, దామన్ డయ్యూ 2 (2), లక్షద్వీపులు 1 (1), మిజోరామ్ 1 (1) పుదుచ్చేరి 1 (1, మొత్తం 17 (16)

బ్రిటన్ రాజకీయ వ్యాఖ్యాతల విస్మయం

లండన్, జనవరి 20

మార్చిలో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతాయని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించడంపట్ల ఇక్కడ జాగరూకతతో కూడిన హర్షాన్ని ప్రకటించారు.

త్వరలో ఎన్నికలు జరగనవనే వార్తలు గతకొద్ది రోజులుగా ప్రచారంలో వున్నప్పటికీ ఏధానమంత్రి నిర్ణయంవల్ల రాజకీయ వర్గాలు విస్మయాన్ని ప్రకటించాయి.

భారతదేశంలో ప్రజాస్వామ్యంపై శ్రీమతి గాంధీ దెబ్బతీసిందని భావించే విమర్శకుల పరిస్థితిని తప్పుగా అంచనా వేశామని భావిస్తున్నట్లు సమాచార్ కథనం.

భారతదేశ పరిస్థితిపైనా శ్రీమతి గాంధీ పైభరిపైనా కామన్స్‌సభ నాయకులు మైకేల్‌ఫుట్ అంచనా వాస్తవమయిందని ఒక వ్యాఖ్యాత అంగీకరించారు భారతదేశం ప్రజాస్వామ్యం నుండి ఎక్కడకు మరలుతుందనే కొంతమంది కమ్యూనిస్టులు డిటెన్షన్‌లోని ఎతిపక్ష నాయకులను విడుదల చేయటం ప్రారంభించడంతో యిప్పటికే నీళ్ళు నములుతున్నారు

పైగా న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్యాఖ్యానిస్తూ ఖచ్చితంగా ప్రజాస్వామ్యం వైపు శ్రీమతి గాంధీ వస్తున్నదని విశ్వసించేందుకు అనేక నిదర్శనాలు కావలసి వుంటుందని పేర్కొంది అయితే ప్రస్తుతానికి యీ అభిప్రాయాన్ని హర్షిస్తున్నారని పత్రిక తెలిపింది.

శ్రీమతి గాంధీ అనుసరిస్తున్న గట్టి విధానాలు తీరు దోపిడీయేనని బి బి వ్యాఖ్యాత పేర్కొన్నారు

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి పథకం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ జనవరి 20

రాష్ట్రంలో తోలు, సబ్బులు వడ్రంగి, కుమ్మరి మున్నగు, వెడనూనె వంటి అడవి గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ముమ్మర కార్యక్రమం చేపట్టిందని కమిషన్ అధ్యక్షులు శ్రీ ఎ. ఎం థామస్ నేడిక్కడ చెప్పారు,

1975 76 లో దేశంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమలు రు 200 కోట్ల విలువగల వస్తువులను ఉత్పత్తి చేశాయని శ్రీ థామస్ ప్రకటించారు.

ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ పరిశ్రమలు రు 2 కోట్ల 50 లక్షలు, గ్రామీణ పరిశ్రమలు రు. 7.6 కోటు వస్తువులు ఉత్పత్తి చేశాయని ఆయన చెప్పారు

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు

చేతివృత్తుల వారికి మెరుగైన పరికరాలు సరఫరా చేయడంతోపాటు శిక్షణ యిస్తుందని ఆయన అన్నారు

గోబర్‌గ్యాస్, చేనేతల అభివృద్ధికి కమిషన్ గణనీయమైన కృషి జరుపుతోందని ఆయన చెప్పారు.

దేశంలో 22 గ్రామీణ పరిశ్రమలను నిర్వహించి, ఖాదీని అభివృద్ధిచేసే కర్తవ్యాన్ని తమ కమిషన్ చేపట్టిందని, వీటి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 21 కోట్ల రూపాయలు కేటాయించిందని శ్రీ థామస్ తెలిపారు.

వత్తి, ఊట వంటి ముడిసరుకులను సేకరించేందుకు రుణాలపై వడ్డీ సబ్సిడీ యిచ్చే ఎత్తుకొనిన కేంద్రం ఆమోదించిందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ గ్రామీణపరిశ్రమలకు ప్రస్తుతం రు 648 లక్షలు అర్థిక సహాయాన్ని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ మంజూరు చేసిందని చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఉన్ని పరిశ్రమ అభివృద్ధికిమంచిఅవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

పనిచెయ్యని సొసైటీలకు ఆర్థిక సహాయం

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు ఒకదానివెంట ఒకటి ఒకే సమయంలో అభివృద్ధి చెందాలని గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ప్రధానంగా ఖాదీ పరిశ్రమ అభివృద్ధి ఆధారపడి వుందని శ్రీ ఎ. ఎన్. థామస్ నేడు విజయవాడలో జరిగిన సదస్సులో తెలిపారు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కార్మికులు ఈ సదస్సు ఏర్పాటు చేశారు

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా పని చెయ్యని సొసైటీలకు కార్మిక సంస్థలకు అర్థిక సహాయాన్ని అందజేసి పునరుద్ధరించడం జరుగుతుందని శ్రీ థామస్ తెలిపారు.

తుపాన్ బాధితులకు సహాయం చెయ్యవలసిందిగా లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వై. నారాయణస్వామి చేసిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ సొసైటీలకు కేటాయించిన ఉపయోగించని నిధులను సహాయానికి జిలేలీ చెయ్యడం జరుగుతుందన్నారు త్వరితంగా గోబర్ గ్యాస్ కర్మాగారాలను నెలకొల్పాలని ఆయన కోరారు

శ్రీ నారాయణస్వామి ఈ సదస్సును ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఏడు జిల్లాలలో గ్రామీణ పరిశ్రమలను ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు సహాయంతో నెలకొల్పి నట్లయితే అధికంగా ఉద్యోగావకాశాలు లభ్యమవుతాయన్నారు

అధికంగా ఉద్యోగావకాశాలుకల్పించే లఘు పరిశ్రమలను అభివృద్ధి చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు

ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ శ్రీ కె. కె రెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా రు 6 లక్షలు మంజూరు చేసినందుకు శ్రీ థామస్‌కు కృతజ్ఞత తెలిపారు

1977-78 సంవత్సరానికి కోటి రూపాయలు మంజూరు చేయాలని కోరారు

ఖాదీబోర్డు సభ్యులు శ్రీసుంకర కనకయ్య స్వాగతం పలికారు.

శ్రీ నారాయణస్వామి పెనమలూరుకు చెందిన 10 మంది కుమ్మరులకు ఒక్కొక్కటికి రు. 650 చొప్పున రుణాలను అందజేశారు

శ్రీ ఆర్. కె రాము వందన సమర్పణ చేశారు.

అనంతరం 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పాఠశాలల పని గంటలు, దినాలపై ప్రభుత్వ కొత్త ఉత్తర్వుల వైరుధ్యాలు

తొలగించాలని కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 21

పాఠశాలల పని గంటలు పని దినాలపై ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులలో పైరెడ్డాలను తొలగించాలని ప్రైమరీ పాఠశాలలు మండి, జూనియర్ కళాశాల వరకు రోజుకు 5½ పని గంటలుగా, 220 పని దినాలుగా నిర్ణయించాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ యూనియన్ కృష్ణాజిల్లా గిల్డు కార్యదర్శి శ్రీ వి గోపాలరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయన ప్రకటన ఇంకా ఇలా వుంది,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ జి వో. నెం. 4 తేది. 5-1-77 ప్రకారం ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు పని గంటలు 6 నుండి 5½ వరకు, బడి దినాలు 240 నుండి 220కు తగ్గించబడినాయి. ఈ పుత్తర్వులను హైస్కూళ్ళలో, జూనియరు కళాశాలల్లో అమలు పర్చుటలో ఈ క్రింది యిబ్బందులు కలవు

ఒకే ఆవరణలో, ఒకే పాఠశాలలో ఒకే సిబ్బందితో పనిచేయుచున్నపుడు అప్పర్ ప్రైమరీ తరగతులను 5½ గంటలకు, హైస్కూలు తరగతులను 6 గంటలకు వరలి పెట్టుట వల్ల హైస్కూలు విధాగములో పని చేయుచున్న ఉపాధ్యాయులు, విద్యార్థులలో తీవ్ర అసంతృప్తి ఏర్పడును

సూపర్ వైజరు స్టడీ, రెమిడియల్ టీచింగు కొరకు కేటాయించిన ఒక గంట సమయము పోను మిగిలిన కాలమును పిరియడ్ విభజించినచో అప్పర్ ప్రైమరీ, హైస్కూలు విభాగములకు పీరియడ్‌కాలము సమానముగా నుండదు అదనుచే అప్పర్ ప్రైమరీ నిడివికు ఒక గంట హైస్కూలు నిడివికు మరొక గంట కేటాయించవలసి వస్తుంది.

ఇట్లు ఒకే ఆవరణలో రెండు యూనిట్లకు విడివిడిగా గంటలు కొట్టుటవల్ల గందరగోళ పరిస్థితి ఏర్పడును.

హైస్కూళ్ళలో కార్పెంటరు, డ్రాయింగు, డ్రిల్లు, హిందీ వగైరా బోధించు నిపుణులను టీచర్సు సామాన్యముగా పాఠశాలకు ఒకరు మాత్రమే వుండుట కొత్త పుత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులు 24 దినములు పనిచేయక తప్పదు. నూతన పుత్తర్వులు హైస్కూళ్ళలోని సెకండరీగ్రేడు పుపాధ్యాయులకు మాత్రమే వర్తించును. ఈ పద్ధతి ప్రైవేటిస్టులు ఉపాధ్యాయులలో తీవ్రమైన అంతర్మథనానికి దారి తీయును.

సంవత్సరానికి 220 బడిదినాలగుటవల్ల హైస్కూలు, జూనియరు కళాశాలలలోని అప్పరు ప్రైమరీ విభాగములకు ప్రతి నెల రెండవ శనివారము సెలవు దినముగా పరిగణించ వచ్చును. ఒక్కొక సెకండరీ గ్రేడు పుపాధ్యాయుడు తప్ప మిగిలిన ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బంది అంతయు రెండవ శనివారము పని చేయవలసి యుండును. 1976 1977 లో యిప్పటికే కలవులు కొట్టాయి అదనపు దినములు పనిచేసినందువల్ల అప్పర్ ప్రైమరీ విభాగానికి 220 బడి దినాలు పూర్తి కాగానే సుమారు 1977 మార్చి నెలాఖరుకే వేసవి సెలవులు ప్రకటించవచ్చును. యస్ యస్. సి ఎగ్జిక్ పరీక్షలు మార్చినెల 15 నుండి ప్రారంభింపబడును గనుక అనాటికే ఇంకా పాఠశాలలు పని దినాలు పూర్తి కాకపోవుట వల్ల పరీక్షలు పూర్తి చేయవలసి యుండును కాని హైస్కూలు ఉపాధ్యాయులు 1977 ఏప్రిల్ నెలాఖరు వరకు పనిచేయవలసి వుంటుంది ఈ కారణంగా పాఠశాలల నిర్వహణకు అంతరాయం ఏర్పడుతుంది.

సూపర్ వైజ్ స్టడీ, రెమిడియల్ టీచింగు పథకం పాఠశాలల పని గంటలు పని దినాలపై ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను తొలగించాలని కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

శాంతి సాధనకు అమెరికా కృషి

కారర్ హామీ; అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం

వాషింగ్టన్, జనవరి 20

సుస్థిరమైన, న్యాయమైన, శాంతియుత ప్రపంచ వ్యవస్థ సాధనలో తోడ్పడవలసిన బాధ్యతను అమెరికా నెరవేర్చగలదని అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ నేడిక్కడ అన్నారు

అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రపంచాన్నుద్దేశించి ఆయన ప్రసంగించారు

దాదాపు లక్ష మంది ఉత్సవానికి హాజరయ్యారు

పేదరికం, ఆకలి, వ్యాధులు రాజకీయ దమనకాండను ఎదుర్కొనడంలో సహకరించవలసి వస్తాయన్నారు

"మానవ ఆకాంక్షలకు మరింత స్పందించే ప్రపంచ వ్యవస్థను రూపొందించే కాలం" ఇతర దేశాలతో సంబంధాలలో తమకు మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు.

"ఇతరులపై పెత్తనం చెలాయించాలనే హక్కు చేయాలనే మేం కోరుకోడం లేదు

అమెరికన్‌లమైన మేము మా దేశ చరిత్రలో ఒక అధ్యాయం ముగించాలి మరొకటి రూపొందించ నారంభించాం ప్రపంచ సమస్యలపై మరింత ఎరివక్క దృక్పథం సాధించాడానికుకుంటున్నాం. ప్రపంచ సమస్యలకు సమాధానాలు మా ఒక్కరివద్దనే లేకన్న వాస్తవాన్ని గుర్తించడమే ఈ దృక్పథం"

"అణు యుద్ధమనే భయానక భూతం నుండి ప్రపంచాన్ని మేమొక్కరమే రక్షించలేం. అలా చేయడానికి ఇతరులతో కలిసి కృషి చేయగలం, చేస్తాం"

"బలీయమైన ప్రత్యర్థుల మధ్య బలాబలాలు సమంగా కొనసాగేందుకే ప్రపంచమింకా భారీ ఆయుధ పోటీలో వుంది"

"భూమి నుండి అణ్వాయుధాలను నిర్మూలించే అంతిమ లక్ష్యంవేపు ఈ పోటీ ఒక అడుగు ముందుకు వేస్తాం"

అమెరికా బలీయమైన దేశంగా ఉంటుంది, అ బలం తగినంత వుంటుంది, యుద్ధంలో దాన్ని ఎక్షించ నవసరంలేదు ఈ బలం అయుధాగారం ప్రమాణంపై కాక భావాల ఔన్నత్యంపై ఆధారపడి ఉంటుంది అమెరికా ఇంత బలంగా ఉంటేనే యితర బలంగా ఉంటుంది ఇతర దేశాల్లో స్వాతంత్ర్య సాధనకు ఉత్తేజం మార్గం అమెరికా ప్రజాస్వామ్యం అనుసరణీయమని కరూపించడమే నన్నారు

స్వేచ్ఛ కోసం ఆకాంక్ష పెరుగుతోంది. ఈ నూతన చైతన్యాన్ని ప్రోది చేయాలి".

అమెరికా కలల నిలుస్తుంది. మనదేశంలో మరోసారి సంపూర్ణ విశ్వాసం వుంచుదాం

రు. 40 కోట్ల విదేశీ వాణిజ్య లోటు

న్యూఢిల్లీ, జనవరి 20

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఎనిమిది మాసాల కాలంలో [ఏప్రిల్ నవంబరు] భారత్ విదేశీ వాణిజ్య లోటు రు 40 కోట్లకు చేరుకున్నది

పులి వాతపడి బాలుని మరణం

హైదరాబాదు జనవరి 20

గత సోమవారం రాత్రి శ్రీ కకుళంజిల్లా జోర్న గ్రామానికి చెందిన శ్రీరాములు అనే ఐదు సంవత్సరాల బాలుణ్ణి పులి తినేసింది.

అద్దంకి తాలూకాలో ఇళ్ళస్థలాల పంపిణీ

అద్దంకి, జనవరి 21

అద్దంకి తాలూకాలోని 47 గ్రామాలలో 20 అంశాల కార్యక్రమంక్రింద 3474 మంది బలహీనవర్గాలవారికి ఇళ్ళ స్థలాలకుగాను 178 47 ఎకరాల స్థలం ఇప్పటికి పంపిణీ చేశారు

ఇందులో 2801 మంది షెడ్యూల్డ్‌కులాల వారు, 454 మంది షెడ్యూల్ తెగవారు 97 మంది వెనుకబడిన తరగతులవారు మరో 28 మంది ఇతరులు వున్నారు

మిగులుభూమి పంపిణీ

ప్రధాని 20 అంశాల కార్యక్రమంలో భాగంగా అద్దంకి తాలూకాలో 46 గ్రామాలలో లెక్కించిన మిగులు భూమి 606.31 ఎకరాలు 9 4 మందికి పంపిణీ చేయడం జరిగింది వీరిలో 469 మంది షెడ్యూలు కులము వారు, 229 మంది షెడ్యూలు తెగల వారు 306 మంది వెనుకబడిన జాతుల వారు ఇతరులు 144 మంది ఉన్నారు 117 కేసులు విచారించగా పై మిగులు భూమి తేలినది మొత్తము అద్దంకి తాలూకాలో 2000 ఎకరములు పైగా మిగులు భూమి తేలవలుచుందని తెలుస్తున్నది

ప్రధాని 20 అంశాల కార్యక్రమములో భాగంగా 6667 91 ఎకరాల ప్రభుత్వ భూమిని 6084 మంది నిరుపేదలకు పంపిణీ చేశారు ఇందులో 2389 మంది షెడ్యూలు కులాల వారు 1208 మంది షెడ్యూలు తెగల వారు వున్నారు.

ఇటీవల తుపాన్ కల్లు దెబ్బతిన్న 614 యిండ్లకు రు 78, 920/-లు పంచారు.

స్వాతంత్ర్యయోధుని మృతి

వీరకోడూరు, జనవరి 21

నరసంగర్ జిల్లా జనగామ తాలూకా చీటకోడూరుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ కొత్త మల్లు రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు.

ఆయన నిజాం వ్యతిరేక పోరాటంలోనూ, సత్యాగ్రహ ఉద్యమంలోనూ ప్రముఖ పాత్ర నిర్వహించారు

కాంగ్రెస్ వ్యతిరేకత ప్రాతిపదికపై ప్రతిపక్షాలతో చర్చలు: శ్రీ బసవపున్నయ్య ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 20

"కాంగ్రెసును నిలంగా వ్యతిరేకించే అన్ని ప్రతిపక్షపార్టీలతో ఎన్నికల సమస్యపై మార్క్సిస్టుపార్టీ చర్చలు జరపగల దని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ బసవపున్నయ్య నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించారు

కేంద్రంలో ఏర్పడ నున్న "ఐక్య ప్రతిపక్ష పార్టీ"తో ఎన్నికలపై చర్చించనున్నారా? అని ప్రశ్నించగా పై సమాధానమిచ్చారు.

"కాంగ్రెసును వ్యతిరేకించే అందరి పట్లా మాకు అసక్తి వున్నది" అని ఆయన స్పష్టంగా చెప్పారు. లోక్ సభ ఎన్నికలు, నూతన రాజకీయ పరిస్థితిని చర్చించి తగు నిర్ణయాలు తీసుకొనేటానికి పొలిట్ బ్యూరో, సెంట్రల్ కమిటీ జనవరి 24 నుండి 29 వరకు న్యూఢిల్లీలో సమావేశం కానున్నట్లు పిల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టు కమిటీ ఏప్రిల్‌లో మొదటి వారంలో సమావేశం కాగలదన్నారు.

లోక్‌సభను రద్దుచేసి, ఎన్నికలు జరపనున్నట్లు ప్రభుత్వం చేసిన ఆకస్మిక ప్రకటన మ్యాదగానూ లేదు - న్యాయమ్మరంగానూలేదు ప్రతిపక్షాలు పదేపదే వ్యతిరేకిస్తున్నా లోక్ సభ పదవీకాలాన్ని 1976 నవంబర్ వరకు పొడిగించి త్వరగా ఎన్నికలు జరపాలని ప్రతిపక్షం పదే పదే చేసిన కోర్కెను తిరస్కరించిన తర్వాత ప్రభుత్వం ప్రస్తుతం యీ ప్రకటన చేయటంలో చిత్తశుద్ధి, నిజాయితీ లేదు." అని అన్నారు.

గత 18మాసాలుగా,ఇంకా అమలులోవున్న అత్యవసర పరిస్థితి, క్రూరమైన చట్టాలకు రాజకీయ ప్రత్యర్థులను గురిచేసి, డిటెయిన్ చేసి నిరాయుధులుగా చేసిన తర్వాత యీ ఎన్నికల ప్రకటన గూర్చి సాహస్యంగా చెప్పాలంటే "అకస్మిక దాడి ఎత్తుగడ" అని చెప్పాలన్నారు.

గత సంవత్సర కాలంగా ఎన్నో వాగ్దానాలను ఎరవేస్తున్న వారిని అత్యవసర పరిస్థితి సడలింపు చేస్తామన్న వాగ్దానం మోసం చేయలేదు అని అన్నారు. ఎన్నికల ప్రకటన పోలింగు తేదీ మధ్య కనీసం రెండు నెలల వ్యవధి లేకపోతే వ్యవధి మొత్తంలో అత్యవసర పరిస్థితిని పూర్తిగా తొలగించకపోతే పాత హక్కులను పూర్తిగా పునరుద్ధరించకపోతే ఎత్తికొన్న స్వేచ్ఛను పునరుద్ధరించక పోతే రాజకీయ కార్యకర్తలపై గల వారంట్లను వెంటనే రద్దు చేయకపోతే రాజకీయ ఖైదీల సంపదనీ విడుదల చేయకపోతే ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయంగాను జరగవని ఆయన అన్నారు.

పైన పేర్కొన్న కోర్కెలు సాధనకై అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపనున్నట్లు అది తమ ప్రధాన కార్యక్రమమని ఆయన చెప్పారు ఈ కోర్కెలపట్ల యితర ప్రతిపక్షపార్టీలు ఆసక్తి చూపకపోతే ఒంటరిగా తాము ఏమి చేయాలన్నది అప్పుడు నిర్ణయి తగలమన్నారు

ఎన్నికలు సక్రమంగా జరగవని భావిస్తే ఎన్నికలను బహిష్కరిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా ఇజ్జతగల రాజకీయనాయకులెవ్వరూ ఇప్పుడుసమాధానం చెప్పరని అన్నారు దేశంలో తమ పార్టీకి లక్షమంది సభ్యులున్నారనిరనిఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఏడువేల మంది సభ్యులున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

42 సీట్లకు బి.ఎల్.డి. పోటీ

ఆంధ్రప్రదేశ్‌లోని 42 లోక్‌సభ స్థానాలకు త్వరలో ఏర్పడనున్న "ఏకైక ప్రజాతంత్ర ప్రతిపక్ష పార్టీ" పోటీ చేయనున్నట్లు ఆంధ్రప్రాంత బి యల్ డి కార్యదర్శి డాక్టర్ ఎలమంచిలి శివాజీ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

జనసంఘ్, బి యల్. డి, సోషలిస్టు కాంగ్రెసు, సోషలిస్టు పార్టీలతో కూడిన "ఐక్య ప్రతిపక్ష పార్టీ" రెండు మూడు రోజులలో ఎర్పడ గలదని, ఢిల్లీ నుండి తమకు విశ్వసనీయ వార్తలు వచ్చాయని చెప్పారు.

"తమ పార్టీ విజాయితీగలవారిని, పరిజ్ఞత దృష్టిలో ఎలాంటి మచ్చలేని వారిని, కాంగ్రెసుతో ఎలాంటి సంబంధాలు లేని వారిని మాత్రమే" అభ్యర్థులుగా నిర్ణయిస్తుందన్నారు ఇండిపెండెంట్లను బలపరిచే సమస్య లేదన్నారు.

పత్రికలపైగల ఆంక్షలను రద్దుచేయాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ఆయన కోరారు.

అత్యవసర పరిస్థితిలో ఎన్నికలు సక్రమంగా జరగనప్పటికీ తమకు మంచి అవకాశాలున్నాయన్నారు.

వాహనాల డ్రైవింగ్ నిబంధన సవరణ

చండీఘర్, జనవరి 20

మోటారు వాహనాలను నడిపే వ్యక్తులు జాగ్రత్తగా వ్యవహరించేందుకుగాను మోటార్ వాహనాల చట్టాన్ని సవరించడం జరుగుతుందని కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ దిల్లాన్ తెలియచేశారు

సవరణల ప్రకారం విధ్వత్యంగా డ్రైవింగ్ చేస్తున్నందుకు లేక మత్తుపానీయాలు త్రాగిన మైకంలో డ్రైవింగ్ చేస్తున్నందుకు రెండుసార్లు శిక్షలు పడిన వ్యక్తులైనప్పటికీ పునరుద్ధరించబడితే అతను తిరిగి డ్రైవింగ్ పరీక్షకు హాజరు కావలసి వుంటుంది డ్రైవింగ్ స్థాయిని మెరుగు పరిచే దుకుగాను రాష్ట్రాలలో అన్ని హంగులుగల డ్రైవింగ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలనుగాను రాష్ట్ర ప్రభుత్వాలను ప్రోత్సహించటం జరుగుతుంది ఈ దిశగా ఢిల్లీ ప్రభుత్వం యిప్పటికే చొరవ తీసుకున్నదని శ్రీ దిల్లాన్ చెప్పారు

ఏకీకృత రాష్ట్రాలలో నిర్వహిస్తున్న రహదారి భద్రత పరీక్షాపులలో భాగంగా ఉత్తర భారత పరీక్షాపును పాటించిస్తూ యీ విషయాలను తెలిపారు. ఈ పరీక్షాపులో రహదారుల ఇంజనీర్లు, నిపుణులు, ట్రాఫిక్ పోలీసులు, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొంటున్నారు

దక్షిణాఫ్రికా విముక్తికి తుదికంటా పోరాటం

విజయవాడ సభలో శ్రీ మూసామల్లా ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ జనవరి 20

దక్షిణాఫ్రికాలో మైనారిటీ శ్వేతజాతీయుల దౌర్జన్యహంకార పాలనను అంతం చేసి పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాల సాధనకు సలల్రంగు జాతి ప్రజలు తుదికంటా పోరాడితారని దక్షిణాఫ్రికా నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి మూసాముల్లా నేడిక్కడ చెప్పారు

సల్లరంగు జాతి ప్రజలకు కనీస ప్రాథమిక హక్కులుకూడా నిరాకరిస్తూ వేలాది దేశభక్తులను పాశవిక నిర్బంధ కాండకు గురిచేస్త

పొగాకుకు గిట్టుబాటు ధర నిర్ణయానికై కిసాన్‌సభ డిమాండ్

హైదరాబాదు, జనవరి 20

ఆంధ్రప్రదేశ్ పొగాకుఉత్పత్తిదారులకు దాలాకాలంగా తీవ్ర సమస్యగావున్న వివిధ గ్రేడ్‌ల పొగాకుకు యిప్పటికీ గిట్టుబాటు ధర లభించక పోవడంవల్ల అఖిల భారత కిసాన్‌సభ జనవరి కౌన్సిల్ ఆందోళనను వ్యక్తం చేస్తూ అన్ని గ్రేడ్‌లకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని డిమాండ్ చేసింది.

మూడు రోజులపాటు జరిగి నిన్న ముగిసిన జనరల్ కౌన్సిల్ ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఎగుమతి చేసే పరుకులలో ఒకటైన వర్జీనియా పొగాకును ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా పండిస్తున్నారు అధికార లెక్కల ప్రకారం మొత్తం పొగాకు పంట విస్తీర్ణంలో 90 శాతం ఆంధ్రప్రదేశ్‌లో వున్నది. మిగిలిన 10 శాతం విస్తీర్ణం యితర రాష్ట్రాలలో వున్నది ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా పొగాకుపండిస్తున్నప్పటికి దానికి అఖిలభారత ప్రాధాన్యత వున్నది. ఎందుకంటే కేంద్ర ఎక్స్పోర్ట్ సుంకం క్రింద రు 300 కోట్లు, విదేశ మారకద్రవ్యం రూపంలో రు. 100 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి యిస్తుంది

ఇటువంటి ప్రాముఖ్యతగల యీ వాణిజ్య పంట ధరలు గొప్ప పెట్టుబడిదారుల చేతులలో జూదం మాదిరిగా తయారయ్యాయి. పొగాకు పండించే రైతులను ఐ. యస్. టి. డి., బి. ఇ టి. తదితర కంపెనీలు వివిధ గ్రేడ్‌ల పొగాకుకు తక్కువ రేటుని నిర్ణయించడం ద్వారా దోపిడీచేస్తున్నాయి. గొప్ప సంస్థ అయిన ఐ. యస్. టి. డి. దయాదాక్షిణ్యాలకు రైతులను వదిలివేయటం జరిగింది. ఆ కంపెనీ నిర్ణయించిందే ఉత్పత్తిదారులకు రేటుగా అమలౌతుంది.

కిర్తిలాల ఆందోళన పలితంగా సిఫార్సులు చేయగలిగిన సంస్థగా గుంటూరులో పొగాకుబోర్డుఏర్పడింది ఈబోర్డుచేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వ్యవసాయ ధరల కమిషన్‌ధృవీకరించవలసి వుంటుంది.

వాలుగుపొర్లు వరుసగా సంభవించిన కరవుల మూలంగా యీ సంవత్సరం పొగాకు ఉత్పత్తి దారులు తీవ్రంగా దెబ్బతిన్నారు. అయితే అదేసమయంలో ఉత్పత్తి వ్యయం అపారంగా పెరిగిపోయింది ఈ విషయాన్ని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయటం జరిగింది.

1976 డిసెంబర్ 31 వ తేదీన సమావేశమైన పొగాకు బోర్డు 15 శాతం గరిష్ట ఎగుమతి ధరను డీలర్లకు సిఫార్సు చేసింది. ఈ ధరతో పెరుగుదలలో కొంత వాటాను ఉత్పత్తిదారులకు లభించే విధంగా చూడాలనే సూచన యిందులో నిబిడీకృతమై వున్నది.

ఇప్పుడు పొగాకు మార్కెట్‌లోకి వస్తున్నది పెద్ద మొత్తంలో పొగాకును కొనుగోలుచేసే కంపెనీ అయిన ఐ యల్ టి డి. రైతులకు పొగాకు బోర్డు సూచించిన రేట్ల మాట అటుంచి, అసలు గత సంవత్సరం యిచ్చిన ధర కూడ యివ్వటం లేదు. బోర్డు చేసిన సూచనను ఐ. యల్. టి. డి. తదితర కంపెనీలు ఉల్లంఘించాయి.

ఈ సంవత్సరం పొగాకుబోర్డు సిఫార్సు చేసిన 15 శాతంధర హెచ్చింపును దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రేడ్‌ల పొగాకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని అఖిలభారత కిసాన్‌సభ డిమాండ్ చేస్తున్నది. పొగాకు ఉత్పత్తిదారుల సమస్యలను ప్రతిబింబించేందుకు గాను బోర్డులో అఖిలభారత కిసాన్‌సభ ప్రతినిధి నొకరిని చేర్చుకోవాలనికూడా డిమాండ్ చేస్తున్నది.

అలీన ఉద్యమానికి సోషలిస్టు దేశాల సహాయ సహకారాలు

ప్రధాని హర్షం

న్యూఢిల్లీ, జనవరి 20

తాము ఏ దేశంతోనూ ప్రత్యేక సంబంధాల కోసం ప్రయత్నించడం లేదనీ, ఏ దేశంతో నైనా తమకున్న సంబంధాలకు ఇతర దేశాలతో ఉన్నసంబంధాలమధ్యనుంచి పెట్టాలని కోరడం లేదని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

"పరీక్షలకు తట్టుకు నిలిచిన దీర్ఘకాలిక సంబంధాల అభివృద్ధిని మేం కొనసాగిస్తాం. అదే సమయంలో మాతో సర్వదాఏకీభవించకుండా ఉన్న వారితో కూడా అవగాహన, సహకారం అభివృద్ధికి కృషి చేస్తాం" అని చెప్పారు.

పోలెండ్ వర్కర్స్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్వర్డ్ గీరెక్ లండన్ పర్యటన సందర్భంలో ఇద్దరు పోలిష్ జర్నలిస్టుల కిచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయం చెప్పారు.

అలీన ఉద్యమాన్ని సోషలిస్టుదేశాలు సరిగా అర్థం చేసుకుని ఇబ్బందిపడనట్లు ఆమె హర్షం ప్రకటించారు.

శాంతియుత సహజీవనమనేది తిరుగు లేనిది. ఉద్రిక్తతల ఉపశమనాన్ని తిరుగు లేనిదిగా చేయాలి. అది ఒక ఖండానికే పరిమితం కాదు సంఘర్షణగల ప్రాంతాలకు అవి విస్తరించాలి. నిజమైన నిరాయుధీకరణకు దారితీయాలి

సంపన్న, పేద దేశాలమధ్య కొట్టొచ్చినట్టు కనిపించే అంతరం శాంతికి భంగకరం. ఇది తర్వల ద్వారా పరిష్కారమయ్యేందుకు యత్నిస్తున్నాం.

అలీన విధానంవల్ల అనేక ప్రపంచ సమస్యలను భారత్ నిష్పాక్షికంగా వ్యవహరించి, సంఘర్షణల నివారణకు దోహదం చేయాలుగుతోంది. అలీన ఉద్యమం నేడొక బలీయమైన శక్తిగా రూపొందింది.

భారత్-పోలెండ్ సంబంధాలు సాంప్రదాయకంగా సుహృద్భావ పూరితంగా వున్నాయి. కష్టకాలంలో పోలెండ్ మా పక్షాన నిలిచింది. మా పారిశ్రామికీకరణకు తోడ్పడింది దన్నారు.

క్రికెట్ మ్యాచ్‌పై రేడియో వ్యాఖ్యానం

హైదరాబాదు జనవరి 20

ఈనెల 22 23, 24 తేదీలలో యిక్కడి లాల్‌బహదూర్ స్టేడియంలో ఎం. సి. సి. దక్షిణమండలంల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌పై ఆలిండియా రేడియో హైదరాబాద్ స్టేషన్ వ్యాఖ్యానం వుంటుంది దీనిని హైదరాబాదు "ఏ" మరియు హైదరాబాద్ "బి" లలో వినవచ్చు.

కల్తీ వేరుశనగ నూనె స్వాధీనం

హైదరాబాదు, జనవరి 21

గత సోమవారం రాత్రి రాష్ట్ర ఆహార మందుల కంట్రోలు డిపార్టుమెంటు బోగస్ నూనె షాపులపై దాడి చేసింది. ఈ సందర్భంగా యిక్కడ కిషన్‌గంజ్‌లోని పెద్దిగారి రామయ్య అండ్ కంపెనీనుండి అనుమతితో కల్తీ చేసిన వేరుశనగ నూనెను స్వాధీనం చేసుకున్నారు

కిషన్‌గంజ్‌లోని షాపులోను, కార్వాన్‌లోని గిడ్డంగులలో కనుగొన్న 20 వేల రూపాయల విలువ చేసే వేరుశనగ, అముదం నూనెలను స్వాధీనం చేసుకొన్నారు.

డయబెటిస్ రోగులు బియ్యం తినొచ్చు

న్యూఢిల్లీ, జనవరి 20

డాక్టర్లు సూచించినఆహారనియమాలను పాటించినట్లయితే బియ్యం, ఆల్కహాలు తీసుకోవటంపై డయబెటిస్ అతి మూత్ర వ్యాధి రోగులు భయపడ నవసరంలేదు.

మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ యం. భాస్కర రావు పంకజనం చేసిన ఒక నూతన గ్రంథంలో ఈ విషయం తెలియచేశారు. ఆహార నియమాలను పాటించటంద్వారా రోగి మామూలుగా జీవించేందుకు అవసరమైన సూచనలు యీ పుస్తకంలో తెలియచేశారు.

ఉత్తర దక్షిణ భారత్‌లలో నిర్వహించిన పరిశోధనల పలితంగా డయబెటిస్ రోగులు బియ్యం తినటం పూర్తిగా నిషిద్ధంకాదని తేలింది.

డయబెటిస్ రోగులు బియ్యం తినరాదని, గోధుమలు తినటం మేలనే పొరపాటు అభిప్రాయం ఒకటి వున్నది అయితే ప్రధానమైన ఆహారధాన్యాలలో పిండిపదార్థం దాదాపు ఒకేవిధంగా వుంటుంది పెద్ద తేడాలేమీ వుండవు. అందువల్ల బియ్యం తినేవాళ్లు గోధుమలు తినవలసిన అవసరం లేదు.

అయితే తినే ఆహార ధాన్యాల పరిమితి విషయం జాగ్రత్తగా చూసుకోవాలి. పరిమితికి మించి తినరాదు.

డయబెటిస్ రోగి కాలాలనుకుంటే ఆల్కహాలు తీసుకోవచ్చును. ఇదికూడా పరిమితంగానే వుండాలి. తియ్యగా వుండే వైన్స్, లిక్కర్స్ తీసుకోకుండా వుండటం మంచిది.

విస్కీ, జిన్, రమ్, బ్రాందీలను తీసుకున్నట్లయితే ఆ మేరకు యితర పదార్థాలలో క్యాలరీల విలువను తగ్గించుకోవాలి ఎందుకంటే ఒక్క గ్రామ్ ఆల్కహాలు ఏడు క్యాలరీలను విడుదల చేస్తుంది.

అయితే "ఇన్సులిన్" తీసుకునే రోగులు ఆల్కహాలు తీసుకునే విషయంలో జాగ్రత్తగావుండాలి ఎందుకంటే "ఇన్సులిన్" ఆల్కహాలు నొక్కివక్కటు కలిగించే శక్తిని సంపాదిస్తుంది. పైగా ఆల్కహాలు తీసుకుంటే ఆకలి కూడా పెరుగుతుంది. పలితంగా రోగి ఆహార అలవాటును అతిక్రమించేప్రమాదంకూడ వుండవచ్చును.

డయబెటిస్ రోగులు 1800క్యాలరీలఆహారాన్ని మాత్రమే తీసుకునేవారు. ఇందులో 140 గ్రాముల ఆహారధాన్యాలు 175 గ్రాముల పప్పులు, 40 గ్రాముల నూనె కొవ్వు, 200 గ్రాముల కూరగాయలు, 125 గ్రాముల చేపలు, కోడి, 75 గ్రాముల పాలు, 60 గ్రాముల గ్రుడ్లు తీసుకోవచ్చును.

కేవలం మూడు నుండి నాలుగు శాతమే పిండి పదార్థాలు వుండే అకుకూరలు, దోసకాయలు, మునగకాయలు, అరటిపువ్వు, క్యాబేజి, కాలీఫ్లవర్, బెండకాయలు, కాకరకాయలు, బూడిద గుమ్మడికాయ తక్కువగా వాడటం మంచిది.

డయబెటిస్ రోగులు పుచ్చకాయ, పప్పుఆరటి, పగం పండిన బొప్పాయి కాయ, నారింజ, ఆపిల్ మొదలైన వాటిని తీసుకోవచ్చును. అయితే క్యాలరీల పరిమితి పెరగకుండా చూసుకోవాలి. 15 శాతానికి మించి పిండిపదార్థం వుండే మామిడిపండ్లు, ద్రాక్షలు, అంటిపండ్లు మొదలైన వాటిని తినకుండా వుండటమే మంచిది.

సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అరెస్టు

హైదరాబాదు, జనవరి 20

జిల్లా షెడ్యూలు కులాల సర్వీస్ కో.ఆపరేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒకబాని, ఆయిల్ ఇంజన్‌కు సంబంధించి డబ్బుల మంజూరుకు సిఫార్సు చేయటానికి గాను అక్రమంగా రు. 500 లంచం పుచ్చుకున్నందుకు ఈనెల 13 న ఆయనను అరెస్టు చేశారు వ్యక్తిగత హామీపై ఆయనను విడుదల చేయడం జరిగింది

నెల్లూరు అవినీతి నిరోధక శాఖ వారు ఈ కేసును చేపట్టారు.

హోల్డింగ్ కంపెనీగా నిజాం చక్కెర ఫ్యాక్టరీ

నిజామాబాద్, జనవరి 20

చక్కెర పరిశ్రమకు ఆర్థిక సహాయం చేసేందుకు నిజాం చక్కెర ఫ్యాక్టరీని ఒక హోల్డింగ్ కంపెనీగా మార్చాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర చక్కెర పరిశ్రమలు, వెనుకబడిన తరగతులశాఖ మంత్రి శ్రీ కె. వి. నరసన్న చెప్పారు.

ఇటీవల ఇక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ బహిరంగ మార్కెట్‌లోచక్కెర విక్రయంవల్ల వచ్చిన లాభంలో సగం చెరకు ఉత్పత్తిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అదనంగా చెరకు ఉత్పత్తిదారులకు రవాణా సబ్సిడీగా టన్నుకు రు. 10 యివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మరికొందరి విడుదల

కండీషర్, జనవరి 20

పంజాబు మాజీముఖ్యమంత్రి శ్రీప్రకాశ్ సింగ్‌బాదల్, శిరోమణిగురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు శ్రీ గురుచరణ్ సింగ్ తోరా, మరో ముగ్గురు అకాలీ నాయకులను నిన్నరాత్రి విడుదల చేసినట్లు అధికార ప్రకటన తెలియచేస్తున్నది.

